కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 29, జూలై 2025 16 పేజీలు



ఇక్కడ ఎస్ఈ...

3౧న కరీంనగర్‌లో వీడ్కోలు
ఆగష్టు ౧న వరంగల్‌లో
విందుకు ఏర్పాట్లు
డిపార్ట్మెంట్లో డివిజన్
వారీగా టార్గెట్లు
టెక్స్ టైల్ పార్క్
టెండర్లలో
గోల్‌మాల్‌కు ఆద్యుడు
మిడ్ మానేరు ప్రాజెక్టుల్లో
విజిలెన్స్ ముందు
నిందితుడిగా..

# పైసా వసూల్

మూడు రోజుల్లో
పదవీ విరమణ ..
దీపం ఉండగానే
ఇల్లు చక్కబెట్టె తీరు

2వ పేజీలో..

అందినకాడికి
దోచుకో..
దాచుకో..

అక్కడ సీఈ

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: అందినకాడికి దోచుకో.. దాచుకో... అధికారంలో ఉండగానే అందినకాడికి సంపాదించుకోవాలి.. ఇది కరీంనగర్ జిల్లాలో ఓ ఉన్నతాధికారి వ్యవహా రశైలి. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఆయన పదవీకాలం ఇంకా మూడు రోజులే ఉంది. ఈలోపు అందినంత దండుకోవడానికి పన్నాగాలు రచిస్తున్నాడు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్న వ్యవపరశైలి ఆ అధికారిది.. ఇప్పటివరకు ఇలాంటి అధికారిని చూడలేదని సొంత శాఖ అధికారులు, సిబ్బందే ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఆయన రిటైర్మెంట్ కు డివిజన్ల వారిగా టార్గెట్లు ఇచ్చి బలవంతంగా వసూలు చేస్తున్నారానే విమర్శలు లేకపోలేదు... కరీంనగర్ జిల్లాలో ఇరిగేషన్ శాఖలో సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్ఈ) గా విధులు నిర్వహిస్తు న్నాడు. అదేవిధంగా హన్మకొండ జిల్లాలో చీఫ్ ఇంజనీర్(సీఈ)గా ఇంచార్జ్ హోదాలో పనులు చక్కబెడుతున్నాడు.



# రెడ్ అలర్ట్

అమరవీరుల వారోత్సవాలలో..
ఇటు పక్క మావోయిస్టుల బ్యానర్లు..
అటు పక్క ఆత్మ పరిరక్షణ ప్రజాఫ్రంట్ కరపత్రాలు..



3వ పేజీలో...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: అనేక సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీ ఉద్యమంలో పనిచేసి, ప్రజాపోరాటంలో అసువులు బాసిన కేంద్ర, రాష్ట్ర నాయకులతో పాటు దళ సభ్యుల వరకు అమరులైన వారిని గుర్తుచేసుకుంటూ మావోయిస్టు పార్టీ నక్సలైట్లు ప్రతియేట జూలై 28వ తేది నుండి ఆగష్టు 3వరకు అమరవీరుల వారోత్సవాలు జరుపుతున్నారు. రెండు సంవత్సరాలుగా అపరేషన్ కగార్‌లో భాగంగా సాయుధ బలగాల నిర్బంధం పెరిగిపోవడంతో దండకారణ్య ప్రాంతానికి వారోత్సవాలు పరిమితమయ్యాయి.

మూడు డెంగ్యూ కేసులు నమోదు..
పారిశుధ్య లోపం,రోడ్డు పై పారుతున్న మురుగునీరు..
పందుల స్వైర విహారం,ప్రబలుతున్న వ్యాధులు.
పంచాయతీ కార్యదర్శి నిరక్ష్యం, అధ్వానంగా కాలనీ..

# ఇందిరమ్మ కాలనీలో జ్వరం



2లో..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో పారిశుద్ధం లోపించడంతో అ కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.కాలనీలో రోడ్లపైన మురికి నీరు ప్రవహించడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు, జ్వరాలు బెంబేలెత్తిస్తున్నాయి.వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లు, మురికి కాలువలు నీటి నిల్వతో దోమలు,ఈగలు విజృంభిస్తున్నాయి. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పందుల స్వైర విహారంజనవాసాలకు 10 కిలోమీటర్ల దూరంలో ఉండాల్సిన పందులు ఇందిరమ్మ కాలనీ వీధుల గుండా స్వైర విహారం చేస్తున్నాయి.

# వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి

వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
అధికారులు అప్రమత్తంగా ఉండాలి..
పారిశుధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలి..
తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టిసారించాలి..
గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలి
రైతులు అందుబాటులో ఎరువులు.. యూరియా..
ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్
జగిత్యాలలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష
సహకార సంఘం.. పీహెచ్‌సీ తనిఖీ



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు వ్యాధుల భారిన పడకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, హెచ్ ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.

2వ పేజీలో...

# వర్షాకాలంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు వ్యాధుల భారిన పడకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, హెచ్ ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం జగిత్యాల కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సర్ఫరాజ్ అహ్మద్ అదనపు కలెక్టర్ బీఎస్‌లతతో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా.. ఎరువుల నిల్వలు.. రోడ్ల పరిస్థితి తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వర్షాల వల్ల ప్రాణ నష్టం.. ఆస్తి నష్టం జరిగిందా.. పశు సంపదకు ఏమైనా ఇబ్బంది కలిగిందా.. వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారా.. తాగునీరు ఏమైనా కలుషితమైందా..? అని అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ వర్షాల వల్ల గ్రామాల్లో వ్యాధులు సంభవించే అవకాశం ఉందనీ, విస్తృతంగా పారిశుధ్య పనులు చేట్టాలని సూచించారు. అదే విధంగా దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయాలనీ, నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకుల్లో తాగునీరు కలుషితం కాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లాలనీ, జ్వరాలు వస్తే ప్రజలకు వెంటనే ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఒక వేళ మళ్లీ భారీ వర్షాలు కురిస్తే ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ సూచించారు. వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని, లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడా డెంగీ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఆదేశించారు. మొత్తానికి ప్రజలు ఏలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని అంశాలను ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగిత్యాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ , సేల్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎరువులు, యూరియా అమ్మకాలపై వివరాలు



అడిగితెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఎరువులు అందించాలని సూచించారు. ఎరువుల గోదాంను పరిశీలించారు. రోజువారీ ఎరువుల అమ్మకాలపై ఆరా తీశారు.

## గ్రామాల్లో ఫీవర్ సర్వే చేపట్టండి..

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్

అధికారులకు సూచభారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు వ్యాధులు సంభవించే అవకాశం ఉందనీ, అధికారులు గ్రామగ్రామానా ఫీవర్ సర్వే చేపట్టాలనీ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులతో మాట్లాడారు. మండలంలో ప్రజలకు ఏమైనా జ్వరాలు.. వ్యాధులు సంభవించాయా..? మందులు అందుబాటులో ఉన్నాయా..? వ్యాధుల నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు.. మండలంలో పరిస్థితి ఎలా ఉంది.. అని వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా చెత్త నిల్వ ఉంచకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. జ్వరాలు, వ్యాధులు రాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. తనను ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించిందనీ, జిల్లాలో వర్షాలు, వరద పరిస్థితులను గమనించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని స్పష్టం చేశారు. వర్షాల వల్ల కొడిమ్యాల మండలంలో ఏమైనా నష్టం జరిగిందా.. ప్రాణ నష్టం.. పశువులకు, గొర్రెలు, మేకలకు హానీ కలిగిందా అని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్ సీలో ఓపీ, ఇన్ పేషెంట్ల వివరాలు కనుక్కున్నారు. మందులు ఉన్నాయా.. అన్ని అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమయ పాలన పాటించాలన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలనీ, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. శానిటేషన్ పనులు వేగవంతం చేయాలనీ, చెత్తను ఎప్పటి కప్పుడు తరలించాలన్నారు. అనంతరం పీహెచ్‌సీలో ఆయన మొక్కను నాటారు. ఆయా కార్యక్రమాల్లో జగిత్యాల అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీఓ మధుసూదన్, జిల్లా వైద్యాధికారి కే ప్రమోద్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పైసా వసూల్

**అందినకాడికి దోచుకో..దాచుకో.. మూడు రోజుల్లో పదవీ విరమణ .. ఇక్కడ ఎస్ఈ...అక్కడ సిఈ... 31న కరీంనగర్ లో వీడ్కోలు.... ఆగస్టు 1న వరంగల్ లో విందుకు ఏర్పాట్లు..... డిపార్ట్మెంట్ లో డివిజన్ వారీగా టార్గెట్లు... టెక్స్ టైల్ పార్క్ టెండర్లలో గోల్ మాల్ కు ఆద్యుడు.... మిడ్ మానేరు ప్రాజెక్టుల్లో విజిలెన్స్ ముందు నిందితుడు**

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: అందినకాడికి దోచుకో.. దాచుకో... అధికారంలో ఉండగానే అందినకాడికి సంపాదించుకోవాలి.. ఇది కరీంనగర్ జిల్లాలో ఓ ఉన్నతాధికారి వ్యవహా రశైలి. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఆయన పదవీకాలం ఇంకా మూడు రోజులే ఉంది....ఈలోపు అందినంత దండుకోవడానికి పన్నాగా లు రచిస్తున్నాడు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టే ఉద్దేశ్యంతో ముందుకు సాగుతున్న వ్యవహారశైలి ఆ అధికారిది..ఇప్పటివరకు ఇలాంటి అధికారిని చూడలేదని సొంత శాఖ అధికారులు, సిబ్బందే ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఆయన రిటైర్మెంట్ కు డివిజన్ల వారిగా టార్గెట్లు ఇచ్చి బలవంతంగా వసూలు చేస్తున్నారానే విమర్శలు లేకపోలేదు...క రీంనగర్ జిల్లాలో ఇరిగేషన్ శాఖలో సూపరింటెండెంట్ ఇంజనీర్(ఎస్ఈ) గా విధులు నిర్వహిస్తున్నాడు. అదేవిధంగా హన్మకొండ జిల్లాలో చీఫ్ ఇంజనీర్(సీఈ)గా ఇంచార్జ్ హోదాలో పనులు చక్కబెడుతున్నాడు. ఇదంతా బాగానే ఉన్నా ఆయన రిటైర్మెంట్ కు కరీంనగర్ జిల్లాలో ఈ నెల 31న ప్లాన్ చేశారు. వరంగల్ లో ఆగస్టు 1న వీడ్కోలు విందుకి ఏర్పాటు చేసి, కిందిస్థాయి అధికారులకు టార్గెట్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఆయన కింది స్థాయి డివిజనల్ ఇంజనీర్లు టార్గెట్లకు ఒప్పుకోకుండా ముఖం చాటేస్తున్నట్లు సమాచారం. ఒక్క పెళ్లికి రెండు ముహుర్తాలు పెట్టి పెండ్లి, రిసెప్షన్ ఏర్పాటు చేసి కిందిస్థాయి అధికారుల నుండి డబ్బులు వసూలు చేస్తుండటం అధికారుల మధ్య చర్చనీయాంశమైంది. కరీంనగర్ జిల్లాలో పూర్తిస్థాయి అధికారి. హన్మకొండలో కేవలం ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ మాత్రమే అయినప్పటికీ ఆయన తీరును మాతృ శాఖ సిబ్బంది చీదరించుకుంటున్నట్లుగుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా:

హన్మకొండలో ఇంచార్జి చీఫ్ ఇంజనీర్గా ఆయన పదవిలో కొనసాగుతున్నా రోజులలో ఆయన మీద ఎన్నో పనుల్లో గోల్మాల్ జరిగినట్టు చర్చ కొనసాగుతుంది..

## టెక్స్ టైల్ పార్క్ గోల్ మాల్:

టెక్స్ టైల్ పార్క్ పనుల నిమిత్తం ముగ్గురు టెండర్లను పాల్గొన్నారు. టెండర్లు పాల్గొన్న ముగ్గురిలో ఇద్దరినీ డిస్క్ క్వాలిఫై చేసి ఒక్కరికి ఆ పనులు కట్ట బెట్టినట్లు సమాచారం. అందులో ఎక్కువ కమిషన్ ఇచ్చిన వారికి మాత్రమే టెండర్లు కట్టబెట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు.

## మిడ్ మానేరు పనుల్లో నిందితుడిగా:

కరీంనగర్ జిల్లాలో మిడ్ మానేరు పనులలో ప్రధాన నిందితుడిగా విజిలెన్స్ అధికారులు ముందు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. మిడ్ మానేరు పల్లెలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే,ఎక్కువ రీవాల్యుయేషన్ వేసి కొత్త కాంట్రాక్టర్లకు పనులు అప్పజెప్పినట్లు వదంతులు ఉన్నాయి. పదవీ విరమణ నేపథ్యంలో ఓబడా కాంట్రాక్టర్ వద్ద అధిక ముడుపులకు బలవంతం చేస్తున్నట్లు తెలుస్తోంది. తాను ఉద్యోగరీత్యా పదవి విరమణ చేయనున్న సందర్భంగాపారితోషకంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వార్తలు ఉన్నాయి.కరీంనగర్ ఇరిగేషన్ శాఖలో ఎస్ఈ గా విధులు నిర్వహిస్తున్న ఆయనపై ఉన్నతాధికారులు ఇప్పటికైనా పూర్తి విచారణ జరిపితే నిజానిజాలు బయటకు వచ్చే అవకాశం లేకపోలేదు....

# కరీంనగర్ జగిత్యాల రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించండి

### తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయండి

### కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన బండి సంజయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్ జగిత్యాల రోడ్డు విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,సోమవారం కేంద్ర రోడ్డు,రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ...ప్తి చేశారు. న్యూఢిల్లీలో నితిన్ గడ్కరీని కలిసిన బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌జగిత్యాల విస్తరణ పనులతోపాటు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ (సీఆర్ఐఎఫ్) మంజూరు అంశాలపైనా చర్చించారు. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం గత ఎన్నికలకు ముందే కేంద్రం రూ.2151 కోట్ల 35 లక్షల నిధులతో ప్రతిపాదనలు రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయా ప్రతిపాదనలకు ఆమోదం పొందడంతోపాటు టెండర్ ప్రక్రియను కూడా ప్రారంభిస్తామని అధికారులు నేటికీ టెండర్ ప్రక్రియ ప్రారంభం కాని విషయాన్ని గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పిలిపించిన గడ్కరీ అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు, న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలోనే కరీంనగర్ జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం ఆయా అడ్డంకులన్నీ అధిగమించి నివేదికను కమిటీకి పంపించామని తెలిపారు.ఆ కమిటీ నివేదిక ఇచ్చిన వెంటనే రోడ్డు పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి అతి త్వరలోనే విస్తరణ పనులకు శ్రీకారం చుడతామని హామీ ఇచ్చారు. అనంతరం బండి సంజయ్ తెలంగాణలో పలు రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయని,వాటిని దృష్టిలో పెట్టుకుని సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) ను విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీంతోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. మొత్తం రూ.113 కోట్లతో కూడిన సీఆర్ఐఎఫ్ ప్రతిపాదనలను గడ్కరీకి సమర్పించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని బావుపేట-ఖాజీపూర్ రోడ్డులో భాగంగా మానేరు నదిపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణంతోపాటు గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి-పోతూర్ రోడ్డు విస్తరణ పనులు వీటిలో ఉన్నాయి. చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు (కిమీ 5/0 నుండి 8/450 వరకు) వంతెనల నిర్మాణ పనుల ప్రతిపాదనలు ఉన్నాయి. అట్లాగే కిస్తంపల్లి వరకు రోడ్డుపై వంతెన నిర్మాణ పనులు, శంకరపట్నం మండలంలోని అర్కండ్ల (గ్రామం) నుండి కన్నాపూర్ (గ్రామం) వరకు వరద కాలువపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రతిపాదనలు సైతం వీటిలో ఉన్నాయి. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులు విడుదలపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బండి సంజయ్ తెలిపారు.

# ఇందిరమ్మ కాలనీలో విష జ్వరాలు..


### మూడు డెంగ్యూ కేసులు నమోదు..

### పారిశుద్ధ్య లోపం,రోడ్డు పై పారుతున్న మురుగునీరు..

### పందుల స్వైర విహారం,ప్రబలుతున్న వ్యాధులు.

### పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం, అధ్వానంగా కాలనీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.. తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో పారిశుద్ధం లోపించడంతో అ కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.కాలనీలో రోడ్లపైన మురికి నీరు ప్రవహించడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు,జ్వరాలు బెంబేలెత్తిస్తున్నాయి.వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లు, మురికి కాలువలు నీటి నిల్వతో దోమలు,ఈగలు విజృంభిస్తున్నాయి. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి జ్వరాలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పందుల స్వైర విహారంజనవాసాలకు 10 కిలోమీటర్ల దూరంలో ఉండాల్సిన పందులు ఇందిరమ్మ కాలనీ వీధుల గుండా స్వైర విహారం చేస్తున్నాయి.కాలనీవాసులు ఈ విషయం పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వీధుల గుండా పందులు గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని,అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అంటున్నారు.అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు....మూడు డెంగ్యూ కేసులు నమోదు.. ఇందిరమ్మ కాలనీ గ్రామంలో మూడు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. దోమల బెడద పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రధానంగా డెంగ్యూ కేసులు పెరుగుతుండడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దృష్టి సారించి తమ ప్రాణాలను కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.... పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం.. పంచాయతీ కార్యదర్శి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉద యం రావాల్సి ఉండగా 10 నుండి 11 గంటల సమయానికి వచ్చి మళ్లీ ఒంటి గంటకు గ్రామాన్ని విడిచిపెట్టి వెళ్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తు న్నారు. పంచాయతీ కార్యదర్శి పనితీరుపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి పై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..




## అమరవీరుల వారోత్సవాలలో..
## ఇటు పక్క మావోయిస్టుల బ్యానర్లు.. అటు పక్క ఆత్మ పరిరక్షణ ప్రజాఫ్రంట్ కరపత్రాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:








అనేక సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీ ఉద్యమంలో పనిచేసి, ప్రజాపోరాటంలో అసువులు బాసిన కేంద్ర, రాష్ట్ర నాయకులతో పాటు దళ సభ్యుల వరకు అమరులైన వారిని గుర్తుచేసుకుంటూ మావోయిస్టు పార్టీ నక్సలైట్లు ప్రతియేట జూలై 28వ తేది నుండి ఆగష్టు 3వరకు అమరవీరుల వారోత్సవాలు జరుపుతున్నారు. రెండు సంవత్సరాలుగా ఆపరేషన్ కగార్‌లో భాగంగా సాయుధ బలగాల నిర్బంధం పెరిగిపోవడంతో దండకారణ్య ప్రాంతానికి వారోత్సవాలు పరిమితమయ్యాయి. సోమవారం మావోయిస్టు వారోత్సవాలు తొలిరోజున పలు ప్రాంతాలలో మావోయిస్టులు అమరవీరులకు జోహార్లు వారోత్సవాలు విజయవంతం చేయండి అంటూ మావోయిస్టు పార్టీ పిలుపునిస్తూ ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఎవోబి ప్రాంతాలలో బ్యానర్‌లు ప్రత్యేక్షమయ్యాయి. మరో పక్క గోదావరి తీరం ప్రాంతాలతో పాటు మన సమీప జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలుచోట్ల మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆత్మ పరిరక్షణ ఫ్రంట్ పేరుతో కరపత్రాలు ప్రత్యేక్షం కావడం గమనార్హం. కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని పలిమల మండలం ముకునూర్, నీలంపల్లి, బూరుగుగూడెం, సర్వాయిపేట గ్రామాలలో మావోయిస్టుల పార్టీ నేతలు జనజీవన స్రవంతిలో కలిసి, సిద్ధాంతాలు వదిలి జనంలోకి రావాలంటూ ఆత్మ పరిరక్షణ ప్రజాఫ్రంట్ కరపత్రాల ద్వారా పిలుపునివ్వడం ఉత్తర తెలంగాణ ప్రాంతంలో చర్చానీయంశంగా మారింది. మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు గడిచిన 2024 జనవరి 1 నుండి 18నెలల కాలంలో వందలాది మంది మావోయిస్టులు ఆపరేషన్ కగార్‌లో ఎన్‌కౌంటర్‌లో అమరులు కాగా, వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ నాయకులు నంబాల కేశవరావు అలియాస్ బస్వరాజ్, చలపతి, అరుణ, గాజర్ల రవి అలియాస్ అజాద్, దివ్యలతో పాటు ఎంతోమంది మావోయిస్టు నేతలు ఎదురుకాల్పుల్లో అమరులయ్యారు. వారిని స్మరిస్తూ 28నుండి ప్రారంభమైన వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని మావోయిస్టు పార్టీ పిలుపునివ్వగా, వారి పిలుపుకు వ్యతిరేకంగా ఆత్మ పరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరిట కరపత్రాలు ప్రత్యేక్షం కావడం అనేక అనుమానాలు తావిస్తుంది.

సిద్ధాంతాల కోసం అడవి బాట పట్టిన అన్నలు, అక్కలు మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యులకు అశకిరణం ఎప్పుడు అయిందని..? మావోయిస్టు అగ్రనాయకులారా.. కాలం చెల్లిన సిద్ధాంతాలను ఇప్పటికైన వీడి ప్రజాస్వామ్య దారిలో జనజీవన స్రవంతిలో కలవండి.. మీ మెదస్సును ప్రజల అభ్యున్నతి కోసం ఉపయోగించండి అంటూ కరపత్రాలలో ఆత్మ పరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరిట పిలుపునిచ్చింది. మనకు సమీపాన ఉన్న కెకెడబ్ల్యూ (కరీంనగర్, ఖమ్మం, వరంగల్) ఏరియాలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చెర్ల మండలం కొత్తగూడెం ప్రధాన రహదారులపై మావోయిస్టుల ఎరుపు రంగు బ్యానర్లు ఏర్పాటు చేసారు. వాటితో పాటు కరపత్రాలను విడుదల చేసి, జూలై 28నుండి ఆగష్టు 3వరకు నక్సల్స్ వారోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.మావోయిస్టులు భారీ ఉద్యమాల ద్వారా ఆపరేషన్ కగార్‌ను తిప్పికొట్టగల్గుతున్నామన్న విషయాన్ని గుర్తించాలని మావోయిస్టు పార్టీ కరపత్రాలలో కోరింది. అయితే అటవి ప్రాంతాలలో ఉదయం నుండే పోలీస్ భద్రత బలగాలు బ్యానర్లను, కరపత్రాలను తొలగించే పనులలో నిమగ్నమై ఉన్నారు. ఒక్క పక్క మావోయిస్టుల వారోత్సవాలు, మరోపక్క ఆత్మ పరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరిట పోటాపోటి కరపత్రాలు తెలంగాణ ప్రాంతంలో దర్శనమివ్వడంతో పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు, భద్రత బలగాలు అప్రమత్తమయ్యాయి. ఈ వారం రోజుల పాటు పోలీస్ నిఘా వర్గాలు డేగ కన్నుతో ఎక్కడ అమరవీరుల వారోత్సవాలు జరగకుండా తమదైన శైలిలో కుంబింగ్ నిర్వహిస్తున్నారు. దీనితో పలు ప్రాంతాలలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి.

## సహకార ఎఫ్ పి వో ల సమీక్ష సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జిల్లాలో ఎఫ్.పి.వో ( ఫుడ్ ప్రాడ్యూసింగ్ ఆర్గనైజేషన్) లు గా ఎంపికైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా సహకార అధికారి సి హెచ్. మనోజ్ కుమార్ ఎఫ్ పి వో ల ఏర్పాటు ఉద్దేశాలను వివరించారు. జాతీయ సహకార అభివృద్ధి మండలి ( ఎన్ సి డి సి) రాష్ట్రం లో సహకార సంఘాల ను ఎఫ్ పి వో లుగా అభివృద్ధి చేసే దిశగా నిర్వహణ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ఎఫ్ పి వో సంఘాలు తమ తమ సంఘాల పరిధి లో వివిధ ఆహార ధాన్యాలు, ఉత్పత్తులను ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు. జిల్లా లో వ్యవసాయం ప్రధాన పాత్ర పోషిస్తుంది కాబట్టి ఈ దిశగా సంఘాలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ కాకతీయ సహకార శిక్షణ సంస్థ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు ఎఫ్ పి వో లకు మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమం లో సహకార శాఖ అధికారులు సుజాత, అసద్, నిజామొద్దీన్, సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

*నర్మెట, జూలై 28 (ప్రభాతవార్త):*

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు బి ఆర్ఎస్ నాయకులు సోమవారం లబ్ధిదారులతో కలిసి భూమి పూజలు నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని, కార్యకర్తలు ఆ దిశగా దూసుకెళ్లాలని మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు నక్కల రవి కోరారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, గద్దం మల్లేష్, బండ విజయ్, పులి సురేష్, కొలిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో గ్రీన్ఇండియా మిషన్

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై28,(ప్రభాతవార్త):*

మున్సిపాలిటి పరిధిలో శ్రీచైతన్య పాఠశాలలో ప్రతి నెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా సోమవారం గ్రీన్ఇండియా మిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్యాల ఉద్యానవన పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ పాల్గొని ప్రకృతిలో చెట్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి మానవాళిని రక్షించే ప్రక్రియ మొక్కలు నాటడంపై ఇచ్చే అవగాహన ఎంతో అభినందనీయం అన్నారు. గ్రీన్ ఇండియా మిషన్‌పై జరిగిన డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. శ్రీచైతన్య స్కూల్ చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించే విధంగా, నీటిని వృదాచేయకుండా, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ తదితరు అంశాలపై పాఠశాలలో పూర్తిస్థాయి అవగాహన ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీవిద్య విద్యార్థులను, ఉపాధ్యాయులను, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమి కోఆర్డినేటర్ కృష్ణారావు, పార్వతి, గౌతమిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధార్, యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### పేకాట స్థావరంపై దాడి ఆరుగురిపై కేసు నమోదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని శ్రీరాములపల్లి గ్రామం లో పేకాడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో ఎస్ ఐ ఎం కృష్ణసాగర్ రెడ్డి ఆధ్వర్యం లో పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడులలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 7380 రూపాయల నగదు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండల పరిధిలో నిషేధిత ఆటలు ఆడినా వారిని ప్రోత్సహించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అలాంటి వారి సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

### మూడపల్లిలో భూ వివాదంలో దాడి

చందుర్తి జులై 27 ప్రభాతవార్త :



చందుర్తి మండలం మూడపల్లిలో భూ వివాదంలో సోమవారం మట్టిమల్ల రవి అనే వ్యక్తిపై దాడి జరిగింది, గ్రామంలో వట్టిమల రవి కుటుంబానికి వట్టిమల్ల రాములు కుటుంబానికి మధ్య కొన్ని రోజులుగా భూమి వివాదం జరుగుతుంది, ఈ నేపథ్యంలో సోమవారం భూమి సాగు చేయడానికి వెళ్లిన వట్టి మల్ల రవి కుటుంబ సభ్యులు వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లగా రాములు కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని ఈ భూమి మాదేనంటూ ఘర్షణకు దిగారు, ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో రాములు భార్య రవి పై కర్రతో దాడి చేసిందని బాధితుడు రవి తెలిపారు, రవి 100కు డయల్ చేయడంతో పోలీసుల సంఘటన స్థలాన్ని సందర్శించారు, గాయపడ్డ రవిని ప్రథమ చికిత్స కోసం తరలించారు, ఈ సంఘటన పై పూర్తిస్థాయి విచారణ చేపట్టి న్యాయం చేస్తామని ఎస్సై రమేష్ తెలిపారు.

### లలితాపూర్‌లో దొంగతనం

#### తులంన్నర బంగారం,వెండి,నగదు చోరి

మానకొండూర్: ప్రభాతవార్త :



మానకొండూర్ మండలం లలితాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఓ ఇంట్లో దొంగలు పడ్డారు. లలితాపూర్ గ్రామానికి చెందిన పొలవేని రాజయ్య అనే వ్యక్తి ఇంటి తాళాలను గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి ఇంట్లో చొరబడ్డారు.ఇంట్లో బీరువాలో ఉన్న తులంన్నర బంగారం,10 తులాల వెండి ఆభరణాలు,రూ.90 వేల నగదు దొంగిలించినట్లు బాధితులు తెలిపారు. రాజయ్య కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేల్ లోని తన చిన్న కూతురు ఇంటికి వెళ్లారు.ఇంటికి తాళం వేసి ఉండటంతో ఇదే అదునుగా భావించిన దొంగలు తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు.చోరి జరిగినట్లు గమనించి రాజయ్య తండ్రి రాజయ్యకు సమాచారం ఇచ్చారు.దొంగతనం సమాచారం అందుకున్న మానకొండూర్ సిఐ బి.సంజీవ్ హుటాహుటిన లలితాపూర్ కు చేరుకొని దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు.క్లూస్ టీం ఎస్ఐ స్వర్ణజ్యోతి సిబ్బందితో లలితాపూర్ చేరుకొని చోరి జరిగిన ఇంట్లో వేలిముద్రలు సేకరించారు.రాజయ్య ఫిర్యాదు మేరకు సిఐ సంజీవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండలం గ్రామాలలో వరుస దొంగతనాలు జరగడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

## పైలేరియా వ్యాది నియంత్రణకై సహకరించాలి

*గార్ల,జూలై28,(ప్రభాతవార్త):*

పైలేరియా వ్యాదిని పూర్తిస్థాయిలో నివారించుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని మండలంలోని ముల్కనూరు పిహెచ్‌సి డాక్టర్ శివకుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బోధకాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త :



వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మేడిపల్లి గ్రామానికి చెందిన సాంబారి జగదీష్ కుటుంబ సభ్యులకు రూ. 60 వేల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేధారి లాజర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్, సీనియర్ నాయకులు మార్గం నర్స రెడ్డీ, మాజి సర్పంచ్ ఉరుమడ్ల నర్సయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు మార్గం నవీన్, బండారి నరేష్, పోతు అశోక్, రాజ్ కుమార్ గౌడ్, చందు, తోట రాజేందర్, జిన్నా నరేష్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిలో అఖిలపక్ష సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త :

మున్సిపాలిటీ నూతనంగా వచ్చిన కమిషనర్ రవీందర్ చాంబర్లో అ



ఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాజా మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ కోరుట్ల పట్టణ అభివృద్ధికి అందరం అండగా ఉంటామని, వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని కమిషనర్ ను కోరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తాజా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేణి నరేష్, కాంగ్రెస్ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు, ఎంఐఎం నాయకులు, ఎంఐఎం, బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు, నయిమ్, సజ్జు, బాబా, వాసిం, బట్టు సునీల్, పహీం తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నర్సింగరావు



కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల సూర్య దినపత్రిక పాత్రికేయులు గోరువంతుల నారాయణ కు ఇన్ఫెక్షన్ కారణంగా కాలును తొలగించగా, సీనియర్ పాత్రికేయులు అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి బాధితులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జువ్వాడి నర్సింగరావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని ఐలాపూర్, యూసుఫ్ నగర్ గ్రామాలలో బాధిత కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. మండలంలోని ఐలాపూర్ కు చెందిన పోట్ట గంగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో, మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో బత్తిని పెద్ద రమేష్ ఇటీవల గల్ఫ్ దేశంలో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కోరుట్ల పట్టణంలోని ఏసుకొని గుట్ట ప్రాంతానికి చెందిన కృష్ణ అనే యువకుడుఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతు స్వగృహం కోరుట్ల కు వచ్చిన కృష్ణ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. జువ్వాడి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, గుగ్గిళ్ళ సురేష్ గౌడ్, శశ్నిధర్ రెడ్డి తదితరులున్నారు


## గంగాధర తహశీల్దార్ పై ప్రజావాణిలో ఫిర్యాదులు

గంగాధర,ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఆచంపల్లి, గట్టుబూత్కూర్, గ్రామాలకు చెందిన గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారి అనుపమ రావు పై సోమవారం ప్రజావాణి లో బాధితులు పిర్యాదు చేసారు. వివరాల్లోకి వెళ్తే గంగాధర మండలం ఆచంపల్లి గ్రామానికి చెందిన రేగుల భూమయ్య తండ్రి ఎల్లయ్య, లకు ఆచంపల్లి రెవెన్యూ శివారులోని సర్వే నంబరు 316/సి లో విస్తీర్ణం ఎ. 102 1/2 గుంటల భూమికి గాను ఎ. 1001/2 గుంటల భూమి మాత్రమే ఆన్లైన్లో నమోదు అయింది. మిగతా రెండు గుంటల భూమి వేరే వ్యక్తి పేరు మీద నివాస స్థలాల కింద ఆన్లైన్లో చూపిస్తుంది అని ఈ విషయంపై రేగుల భూమయ్య మండలంలోని తహసిల్దార్ అనుపమ రావు కి ఫిర్యాదు చేయగా ఆన్లైన్లో పేరు మార్పిడికి లక్ష రూపాయల లంచం డిమాండ్ చేసిందని బాధితుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు తెలిపాడు. అలాగే గట్టుబుత్కూర్ గ్రామానికి చెందిన అముదగొని ఎల్లమ్మ కి గట్టుబుత్కూర్ రెవెన్యు శివారులోని సర్వే నెంబర్ 694ఎ లో విస్తీర్ణం ఎ.00900 గుంటల భూమి విరాసత్ గూర్చి మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా కార్యాలం నుండి ఎవరు స్పందించక పోవడంతో తహసిల్దార్ సమస్య గురించి ప్రశ్నించగా 20 వేల రూపాయల డిమాండ్ చేసిందని అముదగొని ఎల్లమ్మ ప్రజావాణి లో పిర్యాదు చేసినట్టు తెలిపారు. అదే గ్రామానికి చెందిన మారాజు లక్షి ్మ కొనుగోలు చేసిన భూమి సర్వే నెంబర్ 1167బి/1/2 విస్తీర్ణం ఎ00060 గుంటల భూమి రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేసుకొని మరుసటి రోజు రిజిస్ట్రేషన్ కొరకు వెళ్తే తహసిల్దార్ 50 వేల రుపాయలు లంచంగా డిమాండ్ చేసారు అని ప్రజావాణి లో పిర్యాదు చేసినట్టు తెలిపినారు. ఒంటెల భాస్కర్ రెడ్డి, వారి కుంటుంబ సభ్యులు వాటాలు పంచుకోలేదు అని తన సోదరుడు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చూస్తున్నాడు అని సర్వే నెంబర్ 519 లో విస్తీర్ణం ఎ 11000 గుంటల భూమి లో మేము ఇరువురం అన్నములం భూమి పంచుకోలేదు ఇట్టి సర్వే నెంబర్ లో రిజిస్ట్రేషన్ లు చేయకూడదు అని పలు మార్లు తహసిల్దార్ కి పిర్యాదు చేసినప్పటికీ. మా సోదరుడి దగ్గర లంచం తీసుకొని రిజిస్ట్రేషన్ చేసిందని బాధితుడు ప్రజావాణి లో చేసినట్టు తెలిపారు. ఇలాంటి అవినీతి అధికారుల పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## కోరుట్ల వార్త



## టోబాకో ఫ్రీ జెనరేషన్ కోసం కేపీఎస్ హై స్కూల్ విద్యార్థుల ర్యాలీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



నషా ముక్త్ భారత్ అభియాన్!! లో భాగంగా, కేపీఎస్ హై స్కూల్ విద్యార్థులలో పొగాకు వాడకానికి సంబంధించిన హానికర ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తాము నేర్చుకున్న విషయా లను చార్ట్లు, పోస్టర్లు, స్లోగన్ కార్డులు, ఫ్లాష్ కార్డుల రూపంలో సృజనాత్మ కంగా వ్యక్తపరచారు. అనంతరం టోబాకో ఫ్రీ జెనరేషన్ పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ముఖ్యంగా పొగ త్రాగినప్పుడు లేదా నోటి ద్వారా వాడినప్పుడు, మానవ ఆరోగ్యం పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపుతాయి అన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి హైస్కూల్లో పర్యావరణ దినోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణం లోని గడి బురుజు వద్ద గల విశ్వ శాంతి హై స్కూల్లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ బ్రహ్మన్న శంకర్ శర్మ మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ గా వెళ్లి పర్యావరణాన్ని కాపాడాలని నినాదించారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు మాట్లాడుతూ ప్రకృతి ని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రకృతి సమతుల్యంగా ఉండి మంచి గాలి, నీరు అందాలంటే చెట్లను పెంచాలని విద్యార్థులందరు వారి ఇళ్ల వద్ద మొక్కలు పెంచాలని అదేవిదంగా మీ పొరుగు వారికి అవగాహన కల్పించి మొక్కలు పెంచేలా చూడాలని పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్స్

మేడిపల్లి, ప్రభాతవార్త :




మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ నిశాత్ షాహెదా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 విద్యాసంవత్సరానికి గాను ఈ నెల 30 న నిర్వహిస్తున్నామని, 6 వ తరగతి ఇంగ్లీష్ మీడియం లో 10 సీట్లు, ఇంటర్ (ఒకేషనల్ ) కంప్యూటర్ సైన్స్ గ్రూపులో 10 సీట్లు ఉన్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**-అదనపు కలెక్టర్ బి. ఎస్. లత**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి. ఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓ లతో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం



93 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, డి అర్ డి ఓ రఘు వరన్, డీ పి ఓ మధన్ మోహన్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలని నిరసన

**-రోడ్డు నిర్మాణం చేపట్టి రవాణా సౌకర్యం మెరుగుపరచాలి**

**బీర్ పూర్ ప్రభాతవార్త.**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని చర్లపల్లి గ్రామానికి గత కొన్ని నెలలుగా రోడ్డు సౌకర్యం బాగో లేకపోవడం వలన బస్సు రావడం లేదని దీనివలన చదువుకోవడానికి దూర ప్రాంతానికి వెళ్లే విద్యార్థులు విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చర్లపల్లి యువకులు గ్రామస్తుల ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా చేసి నిరసన తెలిపారు. వెనుకబడిన ప్రాంతానికి చెందిన గ్రామానికి కనీస బస్సు సౌకర్యం లేకపోతే తమ పిల్లలు చదువుకునేది ఎట్లా అని ఉన్నత చదువులు చదవడానికి వీర గ్రామానికి ఎలా వెళ్లాలని సరైన రోడ్డు మార్గం లేక బస్సులు రాకపోవడం వలన చాలామంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లక చదువు మానేస్తున్నారని ఇది చాలా ఇబ్బందికరంగా ఉందని యువకులు తెలిపారు. గ్రామ సమస్యను నాయకులు ప్రభుత్వ అధికారులు గుర్తించి చెర్లపల్లి గ్రామానికి రోడ్డు మార్గం ఏర్పరిచి బస్సుల రాకపోకలు నిత్యం ఉండేలా చూడాలని గ్రామస్తులు యువకులు అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి గ్రామ ప్రజలు యువకులు వేల్పుల రాజేష్, ప్రభాకర్, అజిత్, అశోక్, సాయికుమార్, సురేష్, సుశాంత్, ఉజ్వవ్, లక్షి ్మ, మరియు స్కూల్ పిల్లలు విద్యార్థుల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కాంగ్రెస్ బిజెపి బీఎస్పీ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం రోజున కరీంనగర్ మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్, జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సంఖ్య రవిశంకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిజెపి, బిఎస్పి పార్టీలకు చెందిన సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బల్కం మల్లేశం, సురుగు శ్రీనివాస్, ఎలగుర్తి రవీందర్, రాజేశం, నేరెళ్ల మహేష్, మల్లేశ్వరి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ డైరెక్టర్లు సుమారు 300 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారిని కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత, మాజీ జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరు



స్వామి, అనుబంధ సంఘాల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరంల నరేందర్ రెడ్డి, అంకం రాజేశం, లాగల రాజేశం, లింగాగౌడ్, రాజ్ పాల్, రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, రాచకొండ చంద్రమోహన్, సల్మాన్, రుద్ర, శరత్, పర్లపల్లి ప్రభుదాస్, బండపల్లి అంజన్ కుమార్, చల్ల లక్ష్మణ్, మహిళ నాయకురాలు గాదె స్రవంతి, ఆకునూరి మల్లయ్య, తాజా మాజీ సర్పంచులు అన్ని గ్రామాల నాయకులు షుకుర్, కాసారపు తిరుపతి, తదితర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక సందర్శన

**ప్రజలకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి..**

**వైద్య సిబ్బంది శ్రద్ధతో పని చేయాలి..**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ ఐఏఎస్ సోమవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రోజువారి రికార్డులను పరిశీలించి ఇన్ పేషెంట్, అవుట్ పేషెంట్ రికార్డులను పాటించాలని వైద్యులకు సూచించారు. అదేవిధంగా వర్షాకాల ప్రభావరీత్యా కలుషిత నీరు దోమలు వంటి వాటి వల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతారని విష జ్వరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య సేవలు అందించాలని అన్నారు. దోమల నివారణకు దీమోపాస్, ఆయిల్ బాల్స్ ను ఉపయోగిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా వారికి తగిన అవగాహన కల్పిస్తూ ప్రత్యేక శ్రద్ధతో వైద్య సిబ్బంది పని చేయాలని, దోమల నివారణకు తీసుకోవలసిన తదితర చర్యలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇట్టి సందర్శనలో అదనపు జిల్లా కలెక్టర్ బిఎస్ లత, ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, డిఎం అండ్ హెచ్ ఓ ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ శ్రీనివాస్, మండల వైద్యులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, ఎంపీడీవో స్వరూప, ఎమ్మార్వో కిరణ్ కుమార్, సిహెచ్ఓ రాజశేఖర్, హెచ్ వీలు వెంకట నర్సమ్మ, అలివేలు వైద్య సిబ్బంది ఉన్నారు.



# జగిత్యాల వార్త



## సుప్రీంకోర్టులో అప్పీలు చేస్తాం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

పెన్షన్ మొత్తంలో కమ్యుటేషన్ పెన్షన్ కింద ముందే తీసుకున్న ఎక్కువ మొత్తం రికవరీకి 15 ఏళ్ల సమయాన్ని నిర్దేశించే తెలంగాణ ప్రభుత్వ నిబంధనను సవాల్ చేస్తూ పెన్షనర్లు (రిటైర్డ్ ఉద్యోగులు) దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసిందని,దీనిపై సుప్రీంకోర్టు లో అప్పీలు చేస్తామని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. 11 ఏళ్ల 3 నెలల కాలం లోనే అసలు,వడ్డీని రికవరీ చేయాలన్న పెన్షనర్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో సుప్రీంకోర్టు లో అప్పీలు చేస్తామని పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో 18వ సత్సంగ వార్షికోత్సవ వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో18వ సత్సంగ వార్షికోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయని, వందలాదిమంది భక్తులు భక్త మార్కండేయ దేవాలయ సత్సంగం ఆవిర్భవించి 18 సంవత్సరాలు గడిచిన సందర్భం పురస్కరించుకొని సత్సంగ ప్రధాన నిర్వాహకులు ఆకుబత్తిని (గౌరి )శ్రీనివాసు, మరియు సత్సంగ్ నిర్వాహకులు శ్రీ భక్త మార్కండేయ సత్సంగ స్తోత్రమాలిక పుస్తకాన్ని విడుదల చేశారు. ప్రముఖ జ్యోతిష వాస్తు పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల ఆచార్య కౌశిక,మరియు ప్రముఖ పౌరాణిక పండితులు సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ, స్తోత్రమాలిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, రుద్రంగి గోపాలకృష్ణశర్మ, పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు భోగా గంగాధర్ (బిళి) గోదాసు రాజేందర్ కొక్కుల ప్రభాకర్ మహేష్ రాజ్ కుమార్, మరియు కార్యవర్గ సభ్యులు గాజంగి నందయ్య ప్రముఖ వ్యాఖ్యాత పాంపట్టి రవీందర్ సత్సంగ్ ప్రధాన నిర్వాహకులు ఆకుబత్తిని (గౌరి ) శ్రీనివాస్ గుడికందుల వెంకన్న కోటగిరి శ్రవణ్ కుమార్ జిల్లాప్రభాకర్ యాదగిరీ మారుతిరావ్ మాజీ అధ్యక్షులు సత్సంగ్ సభ్యులు మాతలు భక్తులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వృద్ధ మహిళను క్షేమంగా బంధువులకు అప్పగించిన ధర్మపురి పోలీసులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకులపల్లి గ్రామానికి చెందిన మందపల్లి నరసవ్వ వయస్సు79 సంవత్సరాల వృద్ధ మహిళ అనుకోకుండా గ్రామం నుంచి తప్పిపోయి కనిపించకుండా పోయింది.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిదిలోని రాయపట్నం చెక్‌పోస్ట్ వద్ద గస్తీలో ఉన్న పోలీసులు ఆమెను గుర్తించి సంభాషించగా, ఆమె తన గ్రామం రేకులపల్లికి చెందినదిగా, దారి తప్పి ఇక్కడకు వచ్చానని చెప్పారు. వెంటనే సంబంధిత బంధువులను సంప్రదించి వారి సమక్షంలో ముసలమ్మను వారికి క్షేమంగా అప్పగించారు.పోలీసులు ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రతి విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకొని స్పందిస్తున్నారు. ఈ ఘటనలో పోలీసుల చొరవ మరియు బాధ్యతా యుతంగా వ్యవహరించిన తీరును స్థానికులు అభినందించారు.



# పంచాయతీల్లో పైసల్లేవ్..నిలిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు

## గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధం పనులు పట్టించుకోని ప్రత్యేక అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





పంచాయతీ పాలకవర్గాల పాలన ముగిసి 19 నెలలు కావస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగుతూనే ఉన్నది. అప్పటి నుంచి పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. పాలకవర్గాం ఉంటే మాత్రమే వచ్చే ఆర్థిక సంఘం నిధులు ఎప్పుడో నిలిచిపోవడంతో పంచాయతీల్లో పాలన కుంటుబడింది. గ్రామాల్లో పారిశుధ్య పనులు, సామగ్రి కొనుగోలు, ట్రాక్టర్ డీజిల్, వీధి దీపాలు, త్రాగునీటి నిర్వహణకు తోడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే వివిధ కార్యక్రమాల ఖర్చు మొత్తం కలిసి తడిసి మోపెడవుతున్నది. సర్కారు నుంచి నిధులు విడుదల కాకపోవడం, సొంత డబ్బులు ఖర్చు చేయ లేక నిత్యం పారిశుధ్య పనులు భారమవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షాలతో గ్రామాల్లో దోమలు, ఈగలు పెద్దఎత్తున ప్రబలి రోగాల బారిన పడుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టడంపై ఉన్నతాధికారులు ఏమాత్రమూ పట్టించు కోవడం లేదని, గ్రామాలకు కూడా చుట్టపు చూపుగా వచ్చి పోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

### నిలిచిన నిధులు

గతేడాది జనవరిలో పంచాయతీ పాలకవర్గాల గడువు పూర్తికావడంతో అప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసా గుతున్నది. మొదట నిత్యం గ్రామాలను సందర్శించి పాలన వ్యవహారాలు చూసిన ప్రత్యేక అధికారులు ఇప్పుడు కనీసం గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదు. దీనికి తోడు గ్రామపంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోవడంతో గ్రామాల్లో కనీస అవసరాలకు కూడా నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కావడం లేదు. ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ, పల్లె ప్రకృతివనాలు, వైకుంఠథామాలు, హరితహారం మొక్కలకు నీరు అందించడం. వీధి దీపాల నిర్వహణతో పాటు మరిన్ని పనులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటి నిర్వహణ కోసం పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని పంచాయతీ కార్యదర్శులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధి తో పటు కార్యదర్శులు అప్పుల పాలు కాకుండా ఆదుకోవాలని కార్యదర్శులు కోరుతున్నారు.

### ప్రబలిన సీజనల్ వ్యాధులు

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలుతున్నాయి. దీనికి పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకం, వాటికి నిధుల అవసరం ఎక్కువగా ఉంటుంది. ఒక్కో కార్యదర్శి ఏదాది కాలంగా సుమారు రెండు నుంచి మూడు లక్షల వరకు సొంత, ఇతరుల సహకారంతో ఖర్చు చేశారు. అందులో చిల్లిగవ్వ కూడా ఇప్పటి వరకు విడుదల కాలేదు. కేవలం వర్కర్ల వేతనాలను మాత్రమే గ్రామపంచాయతీ ఖాతాల్లో సర్కారు జమచేస్తున్నది. దీంతో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు ఇతర పనులు భారంగా మారుతున్నాయని గ్రామపంచాయతీ కార్యదర్శులు ఆరోపిస్తున్నారు

### పేరుకే ప్రత్యేక అధికారులు

పేరుకే ప్రత్యేక అధికారులు అంటే అవునులే చెప్పవచ్చు ప్రత్యేక అధికారులు తమ శాఖల పండ్లతో పాటు గ్రామపంచాయతీల నిర్వహణలో తమ వంతు పాత్ర ఉండాలి. తొలినాలలో నిత్యం గ్రామాలను సందర్శించి గ్రామాలలో పారిశుధ్యం తో పాటు గ్రామపంచాయతీ నిర్వహణ పనులు చేపట్టారు. కానీ రాను రాను పంచాయతీల నిర్వహణ పట్టించుకున్న పాపాన పోవడం లేదు ప్రత్యేక అధికారులు. పంచాయతీల నిర్వహణ కార్యదర్శనపై పడడంతో పంచాయతీల నిర్వహణ భారంగా మారింది.

### గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించాలి



సంగం సాగర్ మాజీ సర్పంచ్

పంచాయతీ సర్పంచ్ పదవీ కాలం ముగిసి 19 నెలలు గడు స్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి నుంచి గ్రామపంచాయ తీలకు ఒక్క రూపాయి కూడా కేటాయించిన దాఖలాలు లేవు. గ్రామాల్లో పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. సర్కారు స్పందించి గ్రామపంచాయతీల నిర్వహణ కోసం నిధులు కేటాయించడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి.

# హెపాటిటిస్ బి ప్రాణహాని కాదు.. వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చు

## డాక్టర్ రమేష్ రెడ్డి

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



హెపాటిటిస్ బి ప్రాణహాని కాదు వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చు ఇతరులకు సోకకుండా వ్యాక్సిన్ చాలా ఉపయోగపడుతుంది లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సురక్ష హాస్పిటల్ డా జి. రమేష్ రెడ్డి ఎం డి ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం సందర్భంగా హేపాటిటిస్ లక్షణాలు జ్వరం రావడం, పొత్తి కడుపులో నొప్పి రావడం, వాంతులు, విరోచనాలు, అతిగా బరువు తగ్గడం,మూత్రం ముదురు పసుపు రంగులో రావడం, ఇలాంటి లక్షణాలు హెపాటిటిస్ ఏ, బి, సి, డి, ఈ,ఈ లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించి సరైన చికిత్స తీసుకుంటే ఎలాంటి ప్రాణ హాని ఉండదని వైద్యులు సూచించారు హెపటైటిస్ బి ఉన్న వ్యక్తులు వారు వాడిన బ్లేడ్లు కానీ నీడిల్స్ కాని, సిరంజి కానీ,బ్లడ్ ను కానీ, ఇతరులు వాడినచో హెపాటిటిస్ బి సోకే అవకాశం ఉంది. హెపాటిటిస్ బి వల్ల ప్రాణాంతకంగా మారుతుంది దానికి సరైన చికిత్స అందకపోతే క్యాన్సర్ గా మారే అవకాశం ఉంటుంది. హెపాటిటిస్ బి, సి లైంగికంగా సెక్యూర్ చేసుకోకుండా లైంగిక సంప్రదిస్తే హెపటైటిస్ బి సి సోకే అవకాశం ఉంది. ఈ వ్యాధిని ముందే గ్రహించి సరైన చికిత్స చేయించిన ఎలాంటి ప్రాణ హాని ఉండదని వైద్యులు రమేష్ సూచించారు. కాలేయం గురించి అవగాహన ముఖ్యంగా వర్షాకాలంలో కలుషిత నీరు కలుషిత ఆహారం వలన మరియ మాదక ద్రవ్యాలు దురాలవాట్లు ఉన్నవారికి హెపాటిటిస్ సోకే అవకాశం ఉంది. మాధక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు మీ ఆహారంలో నియమాలు పాటించాలని బయట ఆహారం తినొద్దని అని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ కాలేయ వ్యాధి పై అవగాహన సదస్సుకు వచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు,సభ్యుల డాక్టర్ రమేష్ రెడ్డి కాలేజీ స్కూల్ ప్రిన్సిపల్ హెడ్మాస్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు, కార్యదర్శి జైపాల్ రెడ్డి , కోశాధికారి వేములవాడ చంద్రశేఖర్ , ఇల్లెందుల శ్రీనివాస్, మర్రి భాస్కర్, బొమ్మల శివ, ఆల్ రౌండర్ గంగాధర్, ప్రిన్సిపల్ దేవరాం , అధ్యాపకులు విద్యార్థిని లు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

మల్లాపూర్, ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట, రాఘవపేట, నడికుడ, మొగిలిపేట, ఓబులాపూర్, దామరాజ్ పల్లి, వాల్గొండ, మల్లాపూర్, గొర్రెపల్లి, వేంపల్లి వెంకట్రావుపేట, రేగుంట, సాతారం, గుండంపల్లి, చిట్టాపూర్, సిరిపూర్, కుస్తాపూర్, రత్నాపూర్ గ్రామాలకు వెళ్లి సోమవారం రోజున రూ.5,706,612 యాభై ఏడు లక్షల ఆరువేల ఆరు వందల పన్నెండు రూపాయల విలువగల 57 కళ్యాణ లక్ష్మీ ్మ చెక్కులను5,58,000 ఐదు లక్షల యాభై ఎనిమిది వేళ రూపాయల విలువగల 18 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాలకు లబ్ధిదారులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి లు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డీలర్ మల్లయ్య గౌరు నాగేష్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మెట్‌పల్లి క్లబ్ విక్రయించిన వారిపై కేసు నమోదు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలో గత కొన్ని రోజులుగా మెటుపల్లి క్లబ్ స్థలం విషయమై వివాదాస్పదంగా మారగా..క్లబ్ ఆస్తులను విక్రయించిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మెటుపల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ సోమవారం తెలిపారు.వివరాల్లోకి వెళితే.. ఎస్.ఐ కథనం ప్రకారం.. మెటుపల్లి లోని ప్రజలందరికి సంబందిన క్లబ్ ను ఎవరికీ తెలియకుండా క్లబ్ యొక్క ఆస్తులను,భూములను విక్రయించి ప్రజలను మోసం చేసారన్న సమాచారం మేరకు పట్టణానికి చెందిన దొంతుల వెంకటేశ్వర్ రావు ఇచ్చిన పిర్యాదు మేరకు ఏడుగురు వ్యక్తులు చెట్లపల్లి నరేందర్ గౌడ్,గంగుల వివేక్,వేముల కిషన్,దొంతుల సుధాకర్,వేముగంటి భూమేశ్వర్,నీల రాజు,వేముల అశోక్ అను వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లాలో ఓపెన్ స్కూల్ కు సంబంధించిన అడ్మిషన్లు ప్రారంభమైనట్టుగా రాష్ట్ర స్థాయి పోస్టర్ను జిల్లా విద్యాధికారి రాము సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చదువు మానేసిన విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి గానీ లేకుంటే ఇంటర్మీడియట్ లో గాని పాస్ అవ్వడానికి ఇదొక మంచి అవకాశం అని వారిని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా జిల్లాలో చదువు మానేసిన విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు ఓపెన్ టెన్త్ ఇంటర్ కి సంబంధించిన అడ్మిషన్లు వచ్చేనెల ఆగస్టు 28వ తేదీ వరకు అవకాశం ఉందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సూర్య ప్రకాష్ ఎస్ఓ సత్యనారాయణ ఓల్డ్ హైస్కూల్ కోఆర్డినేటర్ బి శ్రీనివాస్ పాల్గొన్నారు

# నిబంధనలు ప్రకారం కోడిగుడ్ల సరఫరా టెండర్ల నమోదు చేయాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్తా

సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా చేసేందుకు నిబంధనలు ప్రకారం టెండర్ దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కోడి గుడ్ల ప్రోక్యూర్ మెంట్ పై నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. ఒక సంవత్సరం పాటు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ పై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు ,మధ్యాహ్న భోజన పథకం మినహాయించి ఒక సంవత్సరం పాటు అవసరమైన కోడి గుడ్లు ప్రమాణాల ప్రకారం సరఫరా చేసేందుకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కోడిగుడ్ల సరఫరా టెండర్ ను దాఖలు చేయాలంటే తెలంగాణలోని కోళ్ల ఫారం గల పౌల్ట్రీ రైతులు గత 3 సంవత్సరాల ఓనర్ షిప్ (202225) చూపించే టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని, లీజ్ కోళ్ల ఫారంకు అర్హత లేదని, ఆగ్ మార్క్ సర్టిఫికేషన్ ఉండాలని, ఒక కోళ్ల ఫారం 8 జిల్లాల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, టెండర్ డాక్యుమెంట్ లో ఉన్న గుడ్లలో కనీసం 40 శాతం వరకు సొంతంగా కోళ్ల ఫారం నుంచి ఉత్పత్తి చేయాలని మిగిలినవి పౌల్ట్రీ రైతుల నుంచి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సర్టిఫికేషన్ తో టై అప్ చేసుకోవచ్చని అన్నారు. టెండర్ దాఖలు చేసే పౌల్ట్రీ రైతులకు గత మూడు సంవత్సరాలలో ఒక సంవత్సరంలో ఐదు కోట్ల రూపాయల విలువగల గుడ్లు సరఫరా చేసిన అనుభవం ఉండాలని, వార్షిక టర్న్ ఓవర్ 4 కోట్ల పైగా ఉండాలని, అవసరమైన లైసెన్సులు ఉండాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంవత్సరం పాటు అవసరమైన కోటి 34 లక్షల 6 వేల 730 కోడిగుడ్లు సుమారుగా అవసరం ఉన్నాయని, ప్రతి కోడి గుడ్డుకు 7 రూపాయల చొప్పున నెక్ రేట్స్ ప్రకారం ప్రభుత్వం చెల్లింపు చేస్తుందని, వీటీ పంపిణీకి ఆసక్తి, అర్హత గల వారు నాన్ రిఫండబుల్ డీడీ 10 వేల రూపాయలు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాజన్న సిరిసిల్ల పేరు మీద డిడి తీసి టెండర్ దాఖలు చేయాలని అన్నారు. టెండర్ దక్కిన వారు 1!! ఈ.ఎం.డీ క్రింద 9 లక్షల 38 వేల 471 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. కోడిగుడ్ల సరఫరా టెండర్ బిడ్ డాక్యుమెంట్ జూలై 29 లోపు డౌన్ లోడ్ చేసుకోని ఆగస్టు 7,2025 సాయంత్రం 4 గంటల లోపు ఆన్ లైన్ లో, ఆగస్టు 8,2205 సాయంత్రం 4 గంటల లోపు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు టెండర్ డాక్యుమెంట్లు హార్డ్ కాపీలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ లో ఆగస్టు 12న టెక్నికల్ బెడ్, 13న ఫైనల్ బెడ్ ఓపెనింగ్ ఉంటుందని పేర్కొన్నారు. టెండర్లను ఆన్ లైన్ లో ఈ టెండరింగ్ ప్లాట్ ఫామ్ లో మాత్రమే నమోదు చేయాలని, ఆఫ్ లైన్ విధానంలో అనుమతించడం లేదని అన్నారు. టెండర్ దాఖలు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే సదరు టెండర్ ను ఏ క్షణంలోనైనా రద్దు చేయడమే కాకుండా బిడ్డను బ్లాక్ లిస్ట్ చేయడం జరుగుతుందని, క్రిమినల్ ప్రొసీక్యూషన్ కూడా చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ మ్రాజం, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ప్రజావాణిలో 204 దరఖాస్తుల స్వీకరన



సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు 204 దరఖాస్తులు కలెక్టర్ స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల వీర్నపల్లి మండలం భూక్య తండా గ్రామం రాశిగుట్ట తండాలో సుమారు 30 మంది కుటుంబలలోని ప్రజలు వైరల్ ఫీవర్, విషజ్వరాలతో గడిచిన 15 రోజులు గా అనారోగ్యంతో బాధపడుతుండగా సోమవారం రోజు తండాలోని ప్రతి ఇంటిలో ప్రియత్రిమ్ స్ప్రే చేయడం జరిగిందాని మోహన్ హెచ్ ఇ ఓ అన్నారు ఫీవర్ ఉన్న వారి నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపించినట్టు వివరించారు ప్రతి రోజు ఫీవర్ సర్వే చేయడం జరుగుతుందని ప్రతి శుక్రవారం రోజు తండాలో డ్రైడే నిర్వహిస్తూ ప్రజలకు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, తప్పనిసరిగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఇండ్ల చుట్టు మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఏ ఎన్ ఎం కీర్తి, ఆశ వర్కర్ సువర్ణ ప్రజలకు అవగాహనా కల్పిస్తున్నారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి స్రవంతి మాట్లాడుతూ తండాలో పర్యటిస్తూ మురికి నీరు నిల్వ ఉండ కుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలిపారు మురికి



నిల్వవున్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు తండాలో దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం అంటి లార్వా స్ప్రే చేయిస్తున్నట్టు తెలిపారు, ఇండ్లలో పెంపుడు జంతువులు ఉండే చోట నీరు నిల్వ ఉండకుండా చూడాలని వర్షాకాలంలోనే ఎక్కువగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తండా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యరోగ్య సిబ్బంది సూచనలు పాటిస్తూ, ఫీవర్ సర్వేకు వస్తున్నా వైద్య సిబ్బందికి సహకరించాలని తెలియజేస్తూ 15 రోజులుగా తండాలో క్రమం తప్పకుండ ప్రతి రోజు పర్యటిస్తున్నట్టు తెలియజేశారు

## బ్యాండ్ కళాకారునికి సన్మానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



బ్యాండ్ కళాకారుడు మహమ్మద్ సలీం కు సోమవారం ఘన సన్మానం లభించింది. జాతీయ సంగీత కళాకారుల సంఘం హైదరాబాదులో డాక్టర్ మంగళంపల్లి మురళీకృష్ణ 95వ జయంతి సందర్భంగా ఆయనను సన్మానించారు. ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సలీం గత కొంత కాలంగా బ్యాండ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. జాతీయ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ నాయకులు చెన్నారావు, గోవింద శర్మలు సలీంను శాలువాతో సత్కరించారు.

## ఆండాళ్ అమ్మవారికి పంచామృత అభిషేకము

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లక్ష్మీ మ్నరసింహస్వామి ఆలయంలో పవిత్ర శ్రావణమాసాన్ని పురస్కరించుకొని శ్రీ ఆండాళ్ అమ్మ వారి తిరు నక్షత్రం పుట్టిన రోజు నక్షత్రం సందర్భంగా శ్రీ లక్ష్మీ మ్ నరసింహస్వామి ఆలయంలో అమ్మ వారికి పంచామృత అభిషేకములు, విశేష అలంకరణ, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్రాపెల్లి ఆనందం, గజభీంకార్ రాజన్న, మోర లక్ష్మీ మ్ రాజం, ఆలయ పూజారులు విష్ణువర్ధన్నరసింహా చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా గోదాదేవి జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:గోదాదేవి జన్మదిన వేడుకలు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని రామాలయంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకొని ఆలయ పూజారి వేణు శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కలకుంట్ల మదన్ మోహన్ రావు ట్రస్టు ద్వారా వారి తల్లిదండ్రులైన కలకుంట్ల రాజేశ్వరరావు వజ్రమ్మ చేతుల మీదుగా దాదాపు 150 బిందెలు, ముత్తైదువులకు వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు భక్తులు

## వ్యవసాయ మార్కెట్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గంభీరావుపేట మండల కేంద్రంలో నూతన వ్యవసాయ మార్కెట్ భవన నిర్మాణానికి సోమవారము స్థల పరిశీలన నిర్వహించారు. తహసిల్దార్ మారుతి రెడ్డి తో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి అనువైన స్థలాన్ని పరిశీలించారు. నూతన భవన నిర్మాణానికి స్థానిక కాకుల గుట్ట వద్ద గత పాలక వర్గం ఆధ్వర్యంలో 5 ఎకరాల భూమిని నిర్ణయించడం జరిగినట్లు తెలిపారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్ణయంలో భాగంగా స్థలాన్ని పరిశీలించారు. ఇట్టి భూమి మండల కేంద్రానికి దూరంగా ఉండి, పూర్తిగా బండరాళ్లతో కూడుకొని ఉండడమే కాకుండా, పొలాల మధ్య దారి కూడా సరైనట్లు లేకపోవడంతో పాటు అక్కడ రక్షణ కూడా ఉండదని విదంగా ఉన్న పరిస్థితిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న అనువైన భూములను పరిశీలించి మార్కెట్ కమిటీ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వపరంగా తమ వంతు ప్రయత్నం చేయనున్నట్లు తిరుపతి ఈ సందర్భంగా తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచ్ పూజం భూమరాజం, ఆర్ఐ సత్యం, మార్కెట్ కమిటీ ఏవో మధులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 25 ఫిర్యాదులు స్వీకరన

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 25 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# పల్లె ప్రకృతి వనం వెల్ది గ్రామం జిల్లాలోనే ఆదర్శం

### డిఎల్‌పి ఓ హరికిషన్

మానకొండూర్, ప్రభాతవార్త :



పల్లె ప్రకృతి వనం వెల్ది గ్రామం జిల్లాలోని ఆదర్శంగా నిలిచిందని ప్రతి గ్రామం ఆదర్శంగా తీసుకోవాలని డి ఎల్ పి ఓ హరికిషన్ అన్నారు. సోమవారం మానకొండూరు మండలం వెల్ది గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆప్ తనిఖీల్లో భాగంగా డిఎల్‌పిఓ హరికిషన్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. అలాగే గ్రామంలోని నర్సరీ కేంద్రం, సిగ్రీగేషన్ షెడ్, పల్లె ప్రకృతి వనం ను జిల్లా అధికారి సందర్శించారు. పల్లె ప్రకృతి వనంలో ఉన్న వివిధ రకాల పండ్లు మొక్కలు, పూల మొక్కలు, ఔషధ మొక్కలు, ఆకుపచ్చని పచ్చదనంతో దర్శనమించిన చెట్లను చూసి చాలా బాగున్నాయని, ఇలా జిల్లాలో నే వెల్ది, వెలిచాల గ్రామలోని పల్లె ప్రకృతి వనం జిల్లాలో రెండు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. పల్లె ప్రకృతి వనంలో ఆవరణ అంతా క్లీన్



అండ్ గ్రీన్ గా చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లోని ప్రజలు కుటుంబ సమేతంగా పల్లె ప్రకృతి వనంలో వన భోజనాలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ఆడుకునే విధంగా పార్క్ లో ఆట వస్తువులు కూడా చాలా బాగున్నాయని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మేందర్ ను అధికారి ప్రత్యేకంగా అభినందించారు. వెల్ది గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని కరీంనగర్ జిల్లా ప్రతి గ్రామం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వన మహోత్సవం లో కార్యక్రమంలో భాగంగా డి ఎల్ పి ఓ మొక్క నాటారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ... మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షిం చాలన్నారు. మనం పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే, పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, టీఏ సత్యానంద్, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మేందర్, మహేందర్, జి పి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయం

### పురుషోత్తం రావుకు ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

మానకొండూర్, ప్రభాతవార్త :



ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడి పాత్ర చిరస్మరణీయంగా మిగిలిపోతుందని వెల్ది గ్రామ ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలోని వెల్ది గ్రామ ప్రభుత్వ హైస్కూల్లో ని ఉపాధ్యాయుడు చిట్యాల పురుషోత్తం రావు ( తెలుగు), ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం సోమవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు రాపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో భాగంగా పురుషోత్తం రావు పనిచేసిన గ్రామాలలో విద్యార్థులు గ్రామస్తుల మన్ననలను పొందాలని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 29 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులకు మంచి విద్యను, క్రమశిక్షణను అందించి, వారు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా కృషి చేశారని తెలిపారు. ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న పురుషోత్తం రావుకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేపట్టి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్య క్రమంలో భాగంగా ఆటపాటలతో కేరింతల మధ్య కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ కనక లక్ష్మి ౖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో లేక దూడ మృతి

ప్రభాతవార్త కొనరావుపేట :

చిరుత దాడిలో లేక దూడ మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలులోకి వచ్చింది. కోనరావుపేట మండలం ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన వేముల మధు అనే రైతుకు చెందిన పాడి పశువులను ఎగ్లాస్పూర్ గ్రామ శివారులోని తన పొలం వద్ద కట్టేసి ఇంటికి వచ్చాడు. అదే రాత్రి చిరుత దాడి చేసి చంపి వేసింది ఈ విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఘటన స్థలానికి చేరుకొని చిరుతదాడులోనే మృతి చెందినట్లు గుర్తించారు .దీంతో అటవీ ప్రాంత రైతులు చిరుత సంచారం చేయడంతో భయాందోళనకు గురవుతున్నారు ప్రభుత్వం రైతుకు నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరారు

# కిసాన్ నగర్‌లో కార్డన్ అండ్ సెర్చ్

### 71 వాహనాలు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





నగరంలోని కిసాన్ నగర్ లో సోమవారం ఉదయం పోలీసులు కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. త్రీ టౌన్ పరిధిలో నిర్వహించిన ఈ తనిఖీల్లో కమిషనరేట్ పోలీసులు అందరూ పాల్గొన్నారు.. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగాయి. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 71 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 64 బైకులు, 6 ఆటోలు, ఒక కారు ఉన్నాయి. అనంతరం సిపి గౌస్ ఆలం స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు. మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ ఆపరేషన్ ద్వారా కిసాన్ నగర్‌లో శాంతి భద్రతలను పటిష్టం చేయడమే కాకుండా, ప్రజలలో నేరాల పట్ల అవగాహన కల్పించినట్లు తెలిపారు.

# తిమ్మాపూర్ కేజీబివిలో మానవ అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలోమహిళలు, అమ్మాయిల పట్ల జరుగుతున్న నేరాలు, ఘోరాలు, అక్రమ రవాణా, అవయవాల విక్రయాలు, మహిళలను లైంగికంగా వేధింపుల గురి చేయడం, చిన్న పిల్లలను పనుల్లో పెట్టుకోవడం తదితర నేరంశాలపై విద్యార్థినిలకు ఎస్ఐ సురేందర్ అవగాహన కల్పించారు. ఇబ్బందుల్లో ఉన్నవరైనా ఏ సమయంలోనైనా1098, 100, 112 నంబర్లకు కాల్ చేయాలని , పోలీసులు వెంటనే స్పందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ కిరణ్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రభాతవార్తకు స్పందన

# కాల్వర్టుపై మరమ్మత్తులు చేపట్టిన కాంగ్రెస్ నేతలు

### వేగురుపల్లి కి వెళ్తున్న ఆర్టీసీ బస్సు

### ఎమ్మెల్యే కవ్వంపల్లికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

### ప్రయాణికుల హర్షం వ్యక్తం

మానకొండూర్, ప్రభాతవార్త:




ఈనెల 26న, ప్రభాతవార్త పత్రికల్లో భారీ వర్షాలకు రోడ్లు ధ్వంసం, మూడు రోజులుగా ఆర్టీసీ సేవలు బంద్, వేగురుపల్లికి వెళ్ళని ఆర్టీసీ బస్సు, పట్టించుకోని అధికారులు అనే కథనానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి రోడ్డు మరమ్మతులు చేప ట్టాలని వెల్ది గ్రామ కాంగ్రెస్ నేతలకు ఆదేశించడంతో గ్రామ



కాంగ్రెస్ నేతలు వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి కాల్వ ర్టు పై మొరం పోయించి, ట్రాక్టర్‌తో చదను చేపట్టి మరమ్మత్తులు చేపట్టారు. మండలంలో ఇటీవల భారీగా కురిసిన వర్షాలకు మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి అయిన వెల్ది గ్రామంలో కాల్వర్టు పై వాహనదారులకు రాకపోకలకు ప్రమాదకరంగా మారడంతో ఆర్టీసీ బస్సులను ఆ శాఖ అధికారులు వేగురుపల్లి కి వెళ్లకుండా వారం రోజులుగా నిలిపివేశారు. ఈ రహదారి కాల్వ ర్టు పై వారం రోజులుగా ఆర్టీసీ బస్సులు సేవలు నిలిపివేయడంతో పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండల ప్రజల సమస్యల దృష్టిలో పెట్టుకొని తక్షణమే కాల్వ ర్టు పై మరమ్మతులు చేపట్టాలని వెల్ది గ్రామ కాంగ్రెస్ నేతలకు ఆదేశించడంతో సోమవారం ప్రధాన రహదారి కాల్వ ర్టు పై మరమ్మతులు చేపట్టారు. సాయంత్రం నుండి ఆర్టీసీ అధికారులు కరీంనగర్ నుండి వేగురుపల్లి కి వెళ్లే బస్సు రావడంతో పలు గ్రామాల ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల స్పందించిన మానకొండూరు ఎమ్మెల్యేకు పలు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభాతవార్త పత్రిక ద్వారా ప్రజా సమస్యలపై అధికారులకు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఖివార్తఖి దినపత్రిక యజమాన్యానికి పలు గ్రామాల ప్రజలు అభినందించారు.

# సాంకేతిక నైపుణ్యం పై నూతన కానిస్టేబుళ్లకు శిక్షణ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు టెక్నాలజీ వినియోగంపై దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. మంగళవారం మొదటి విడత శిక్షణ తరగతులను ప్రారంభించారు. కమీషనరేట్ కేంద్రంలోని ఐటీ కోర్ కార్యాలయంలో పోలీసులు ఉపయోగించే వివిధ సాఫ్ట్వేర్‌లు, అప్లికేషన్‌లు, సాంకేతిక పరిజ్ఞానంపై ఈ శిక్షణ కొనసాగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, కమీషనరేట్ వ్యాప్తంగా నూతన కానిస్టేబుళ్లకు ప్రాథమిక శిక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి టెక్నాలజీపై పట్టు సాధించేలా ఈ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ వారం రోజుల శిక్షణలో భాగంగా, పిటిషన్ డ్రాఫ్టింగ్ , ఛార్జిషీట్ దాఖలు వరకు గల విధానాలు, సీసీటీఎన్ఎస్ , పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో ఈసమన్ల జారీ, అమలు, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష య , టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక , ఆర్థికేతర నేరాల గురించి, సీడీఆర్ వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌లపై సమగ్ర శిక్షణ ఉంటుందని ఆయన వివరించారు. నేరాల ఛేదనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు జి. విజయ కుమార్, వేణుగోపాల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భువనేశ్వర్ జాతీయ కార్యశాలలో పాల్గొన్న కలెక్టర్

## పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రతపై ప్రసంగించిన పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం భువనేశ్వర్ లో నిర్వహించిన రెండు రోజుల జాతీయస్థాయి కార్యశాలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఆహ్వానం అందింది. ఈ మేరకు కలెక్టర్ ఈ కార్యశాలలో పాల్గొన్నారు. పారిశుధ్యం, ప్రజారోగ్య వ్యవస్థలకు పారిశుధ్య కార్మికులు పునాదిగా నిలుస్తున్నప్పటికీ వారు అసురక్షి త పని పరిస్థితులు, పరిమిత రక్షణలు, సామాజిక అణచివేతను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సంస్కరణల తక్షణ అవసరాన్ని గుర్తించిన ఒడిశా ప్రభుత్వం 26, 27 తేదీల్లో భువనేశ్వర్ లో కార్యశాల నిర్వహించింది. పారిశుధ్య పనులలో భద్రత, రక్షణ, పారిశుధ్య కార్మికుల గౌరవం పెంచేందుకు ఇతర రాష్ట్రాలు, సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను ఈ కార్యశాలలో చర్చించారు. పారిశుధ్య కార్మికుల భద్రతకు కరీంనగర్ లో తీసుకుంటున్న చర్యలను భువనేశ్వర్ జాతీయ కార్యశాలలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు. జిల్లాలో యూనిసెఫ్ సంస్థ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పారిశుధ్య కార్మికుల భద్రతా చర్యలను గురించి తెలియజేశారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేకంగా రూపొందించిన ఆరోగ్య కార్డులు అందచేశామని, తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలను రికార్డు చేశామని తెలిపారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా మహిళా కార్మికులకు ఈ విధానం వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. స్క్రీనింగ్ పరీక్షల్లో ప్రమాదకర వ్యాధులను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స అందించి వారిని ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని సూచించారు. కంటి పరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వారి ప్రధాన భద్రత కోసం కార్మికులందరికీ పిపిఈ కిట్లు, హెల్మెట్లు, గ్లౌజ్ వంటి రక్షణ కవచాలు అందించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉంటారని, ఈ విధానాన్ని కరీంనగర్లో విజయవంతంగా అమలు చేశామని వివరించారు. అదేవిధంగా ప్రమాదాల వల్ల లేదా వివిధ కారణాల వల్ల కార్మికులు మరణించినప్పుడు వారి కుటుంబాలను ఆదుకునేందుకు బీమా ఉపయోగపడుతుందని, అందుచేత కరీంనగర్ జిల్లాలో ప్రతి కార్మికుడికి గ్రామపంచాయతీ, మున్సిపల్ నిధులతో పీఎంజెజెబివై, పీఎంఎస్బివై, పోస్టల్, బ్యాంకుల ద్వారా బీమా చేయించామని ఈ కార్యశాలలో వివరించారు. ఈ కార్యశాలలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ఒరిస్సా రాష్ట్ర ఉన్నతాధికారులు కరీంనగర్లో పారిశుధ్య కార్మికుల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై ప్రశంసించారు. కరీంనగర్ అనుసరిస్తున్న విధానాలను అన్ని రాష్ట్రాల్లోనూ అనుసరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో పారిశుధ్య కార్మికుల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను గురించి కలెక్టర్ తెలుసుకున్నారు.

# కాంగ్రెస్, టీఆర్ఎస్ లకు ఓట్లడిగే హక్కులేదు

## ప్రజలు బీజేపీ వైపే ఉన్నారు

### బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీ లకు ఓట్లడిగే హక్కులేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలం లోని ముఖ్య నాయకులతో మహాత్మానగర్ లో మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తిమ్మాపూర్ మండలం నుండి అత్యధిక ఓట్లతో ప్రజలు బండి సంజయ్ కు భారీ మెజారిటీ అందించారని గుర్తుచేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతో మండలం లోని ప్రతీ గ్రామం లో సిసి రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు మంజూరు చేశారని తెలిపారు. గతం లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ద్వారా గెలిచిన జడ్పిటీసి, ఎంపీటీసి, సర్పంచ్ లు పరిపాలన పరంగా ప్రజలకు తీవ్ర, కష్ట, నష్టాలను కలిగించిందని ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. ఏళ్లతరబడి పెన్షన్ ల కోసం లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అమలుగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పరిపాలన వైఫల్యాలను, మోసాలను గడప గడప కు ప్రచారం చేయాలని అన్నారు. పార్టీ సర్వే ప్రకారం అభ్యర్థులకు టికెట్ లు కేటాయించబడతాయని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని తెలిపారు. ప్రతీ గ్రామం లో బూత్ కమిటీ ని పటిష్టం చేయాలని కోరారు. జడ్పిటీసి తో పాటుగా ఎంపిపి ని గెలిచే విదంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఎన్నికలెప్పుడొచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పటీసి ఎడ్ల జోగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు రాజు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, బండి సాగర్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, కానుగంటి మధుకర్ రెడ్డి, వేల్పుల ఓదయ్య, కామెర వెంకటేష్, గొల్ల గణేష్, ఎడ్ల భూంరెడ్డి పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# ప్రజావాణికి 328 దరఖాస్తులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 328 మంది అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ శ్రీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను సంబంధిత సెక్షన్ అధికారులు సత్వరమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో నమూనా ఎన్నికలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలం, పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి మంత్రి మండలిని ఎన్నుకోవడానికి ఎన్నికలను సోమవారం నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి, సాంస్కృతిక రంగానికి లీడర్లను, డిప్యూటి లీడర్లను ఇబ్యాలెట్ విధానంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా పలు విధులను విద్యార్థులు నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల అధినేత డా. ఇ. ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకుని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాద్యాయులను, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమాజంలో ఓటుకు ఉన్న పాధాన్యతను, విలువను తెలుపుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్. వి.రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాద్యాయుడు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, సాంఘీక శాస్త్ర ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడీ గిఫ్ట్ గా 20 వేల సైకిల్స్ పంపిణీ కార్యక్రమం చేస్తున్నారని, సోమవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు బిజెపి నాయకులు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు హాజరై మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబానికి చెందిన వారే అని, వారి తల్లిదండ్రులు ఎక్కువగా వ్యవసాయ కూలీలే అని, పిల్లలకు రవాణా సౌకర్యాలు ఉండవని, పిల్లలను స్కూల్ లో దింపడానికి కూడా వారికి టైం ఉండదని, దీంతో పిల్లలు ఎక్కువ దూరం నడుచుకుంటూ స్కూల్ కు వెళ్ళాల్సి వస్తుందని, బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చేపట్టిన



ప్రజా సంగ్రామ పాదయాత్రలో గుర్తించి వారికి సైకిళ్ళు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సైకిళ్ళు అందుకున్న విద్యార్థులు తమ బాధను అర్థం చేసుకొని బండి సంజయ్ సైకిల్ ఇవ్వడం వలన రేపటి నుంచి స్కూల్ కి టైంకి వచ్చి చదువుకొని మంచి మార్కులు సాధించి బండి సంజయ్ పేరు కాపాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామిడి సురేందర్ రెడ్డి, పుల్లూరు ఈశ్వర్, బూత్ కమిటీ అధ్యక్షులు నాగపురి విక్రం, మూగల మొగిలి, పెద్దోజు రాజేష్, కవిడే కుమార్ స్వామి, ఎగ్గేటి శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల విడుదలపై అంత నిర్లక్ష్యం ఎందుకు...

-- ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల పాలనలో అన్ని శాఖలకు మంత్రులను కేటాయించి, భవిష్యత్తు విద్యార్థుల చదువులకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గు చేటని, విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, గురుకులాలను ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని వెంటనే స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో, హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ లు జరిగి విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న వారిని పట్టించుకోవడం లేదని, ఫుడ్ పాయిజన్ సమస్యను పరిష్కారం చూపడం లేదని, రాష్ట్రంలో విద్యా రంగానికి ప్రత్యేక మంత్రి లేకపోవడం ద్వారానే సమస్యలు ఎదురవుతున్నాయని, సిఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని ఎవరిని కలవకుండా సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టడంలో, విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఆర్టీసీ బస్సు పాస్ చార్జీలు పెంచి విద్యార్థులపై భారం మోపారని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిలాష్, నవీన్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన డాక్టర్ బొరగాల రాజమోహన్ కు సన్మానం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** హుజురాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన ప్రముఖ న్యూరో స్పెషలిస్ట్, పేదల పక్షపాతి డాక్టర్ బొరగాల రాజమోహన్ ప్రభుత్వ వైద్య కళాశాల మహబూబాబాద్ లో న్యూరో సర్జన్ విభాగ అధిపతిగా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం ఎమ్మార్పీఎస్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య, వివిధ సంఘాల నాయకులు రాజమోహన్ ని ఇంటి వద్ద గౌరవపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో వైద్య రంగంలో మరెన్నో ఉన్నత పదవులు అలం కరించాలని, పేద వర్గాలకు ఆరోగ్య సేవలు అందించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కార్యదర్శి డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బిజెపి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బొరగాల సారయ్య, కాంగ్రెస్ పార్టీ



ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎర్ర రవీందర్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎర్ర రాజ్ కుమార్, యంఈఫ్ నాయకులు పుట్టపోగుల ప్రసాద్, ఎర్ర మొగిలి, యూత్ నాయకులు ఎర్ర శ్రీధర్, మాజీ సర్పంచ్ ఎల్కపల్లి బాబు, 30 వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర కుమార్, మాదిగ కుల సంఘ నాయకులు ముక్క రామస్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మెలుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వానకాలం సాగు చేస్తున్న పత్తి పొలాల పరిశీలన

**మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం...!!**



**ప్రభాతవార్త కేశేపల్లి జూలై 28** ఈ రోజు కొండకిందిగూడెం గ్రామంలో ప్రస్తుతం వానాకాలం సాగుచేస్తున్న పత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు గారితో కలసి పరిశీలించటం జరిగింది,ప్రస్తుతం పత్తి పంట విత్తనాలు వేసి 4560 రోజుల దశలో ఉంది, గత వారం రోజులుగా కురిసిన వర్షాల వలన ప్రత్తి పంటలో ఎక్కడైనా వడలు తెగులు గమనించిన యడల తెగులు సోకిన మొక్కల మొదళ్ల తడిచేలా 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోడ్ మందును లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదల్లు చుట్టూ పోయాలి. అలాగే పంట త్వరగా కోలికోవటానికి నీటిలో కరిగే ఎరువులనా మల్టీ 613.0.45 లేదా 10గ్రాముల యూరియా లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పోషకాలను పంటలపై పిచికారి చేయాలి, అదేవిధంగా ప్రత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు ఏసీట్స్ 1.5గ్రా లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ. లేదా ఏసీటమీప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథ గ్జామ్ 0.2 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2.0 మి.లీ. లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలి,ఎరువుల సరఫరా.అదేవిధంగా పాస్ కేశేపల్లి అరగ్స్ ఇనుపాముల నందు రైతులకు ఎరువుల సరఫరా పర్యవేక్షి ంచటం జరిగింది. అదేవిధంగా మండలంలో ప్రస్తుతం వ్యవసాయ అవసరతలకు కావలిసిన యూరియా కాంప్లెక్స్ ఎరువులు మండల పరిధిలోని పాక్స్ /అరగ్స్/ అండమ్స్ ప్రైవేట్ ఎరువుల షాపులలో అందుబాటులో ఉన్నవి కావున రైతు సోదరులకు తెలియపరచ నైనది,ఈ క్షేత్ర పర్యటనలో ఏవో పురుషోత్తం, ఏఈఓ నాగరాజు,రైతులు కందుకూరి మోషయ్య, శ్రీను,రేణుక పాల్గొన్నారు.




# నూతనంగా ఎన్నికైన లియాఫీ కార్యవర్గాన్ని సన్మానించిన మాజీ మున్సిపల్ చైర్మన్


**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



నూతనంగా ఎన్నికైన ఎల్ఐసి ఏజెంట్ల హుజురాబాద్ బ్రాంచ్ లియాఫీ కార్యవర్గాన్ని జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో సోమవారం మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర రావు జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ తో కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన హుజురాబాద్ బ్రాంచ్ అధ్యక్షుడు మొకిరాల సంపత్ రావు, కార్యదర్శి మునిగాల సమ్మారావు, కోశాధికారి గంట సంపత్, కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో లియాఫీ నాయకులు ఎల్ఐసి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మండలంలో దళిత బంధు రెండో విడత అమలుకు డిమాండ్

-- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత




**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండల దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు కోడిగూటి చేరాలు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని నాలుగు మండలాల్లో రెండవ విడత దళిత బంధు అమలు అవుతుందని, అదే విధంగా హన్మకొండ జిల్లాలో ఉన్న కమలాపూర్ మండలంలో కూడా రెండవ విడత దళిత బంధు అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశామని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికలకు ముందుగా దళిత బంధును అమలు చేయాలని, లేకపోతే దళిత సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన జరిపిస్తాయని తెలియజేశారు. దళిత బంధు వచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని, దళితుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడితే తగిన మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాట్ల దినేష్, మాట్ల రాజ్ కుమార్, యాలాల రాము తదితర పాల్గొన్నారు.

# మాజీ జెడ్పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి పరామర్శ



**కట్టంగూర్, జూలై 28, ప్రభాతవార్త,** కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ తండ్రి తరాల పరమానందం ఇటీవల మృతి చెందడంతో సోమవారం నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మండలంలోని ముత్యాలమ్మ గూడెంలో గల మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ ఇంటిని సందర్శించి పరమానందం చిత్రపటం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# పేదల కళ్లల్లో ఆనందం నిపండమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

♦10 ఏళ్లలో బిఆర్ఎస్ డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు.
♦రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించాలి.
♦పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.
♦రూ. 90 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం.





పెద్దపల్లి,ప్రభాతవార్త:

పేదల కళ్లల్లో ఆనందం నిపండమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట,ముత్తారం గ్రామాల్లో సోమవారం రూ.90 లక్షల నిధులతో పలు డ్రైనేజీలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అదేవిధంగా ముత్తారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. గౌరెడ్డిపేట,ముత్తారం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2 లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణసదుపాయం,రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు,ఉచిత ఆర్టీసీబస్సు సౌకర్యం,రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్షలకు పెంపు,కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ.500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.10 ఏళ్లలో బిఆర్ఎస్ డబుల్ బెడ్రూం ఇండ్లు, ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు.రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి,సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ స్వరూప,నర్సింహారెడ్డి, నుగిళ్ల మల్లన్న,సయ్యద్ మస్రత్, సందనవేణి రాజేందర్, కలవేణి మహేందర్,ఎడల్లి శంకర్,నరేష్, ఆర్యాటీ సంతోష్,కట్కూరి సుధాకర్రెడ్డి, కొమ్ము శ్రీనివాస్,పోల్సని మల్లేష్,కొమ్ము కర్ణాకర్,కొమ్ము అభిలాష్,చిట్టావేన మోహన్,నల్లగొండ కుమార్, రమేష్,ఎద్దుకుమార్, కోటశరత్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## డివిజన్లోని సమస్యలను పరిష్కరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ ప్రస్తుత 38వ డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆర్ష ఫౌండేషన్ అధ్యక్షులు బూడిద హర్ష విజ్ఞప్తి చేశారు. సోమవారం నగర ఇన్ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీకి ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. డివిజన్లో ముఖ్యంగా వీధికుక్కలు బెడద పెరిగిందని, ప్రజలపై, చిన్న పిల్లలపై కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయని అన్నారు. కుక్కల బెడద నివారించాలని కోరారు. అదేవిధంగా డివిజన్లో రోడ్ల గుంతల మయంగా మారాయని, కాలువల్లో మురుగు నీరు నిలిచిపోతుందని తెలిపారు. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణంపై దుష్ప్రభావం తగ్గించాలి

రామగుండం నగర డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త:



చెత్తను రీ సైకిలింగ్ చేసి పర్యావరణంపై దుష్ప్రభావం తగ్గించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం గౌతమి నగర్లోని డిఆర్సిసి కేంద్రం, కంపోస్ట్ యార్డులలో వేస్ట్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ చెత్తతో సంపద సృష్టించడానికి అపార అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి పొడి చెత్త, తడి చెత్త వేర్వేరుగా సేకరించి రీ సైకిలింగ్ ప్రక్రియ విజయవంతంగా కొనసాగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కాగా ఆయన అంతకుముందు 7బి కాలనీ, విట్టల్ నగర్లో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ గుర్తించి శుభ్రం చేసి, ముగ్గులు వేసి, అక్కడ చెత్త పడ వేయవద్దని చుట్టు ప్రక్కల వారికి అవగాహన కల్పించారు. చెత్త డంప్ యార్డ్ సందర్శించి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా సిఓ శ్వేత, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, ఆర్పిలు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

## ముతూట్టు మినీ ఫైనసిరేర్స్ను ప్రారంభించిన అన్నయ్య

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



నూతన ముత్తూట్ మినీ ఫైనసీరేస్ బ్రాంచ్ నీ పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మెన్ అంతటి అన్నయ్య గౌడ్ సోమవారం ప్రారంభించారు.ముతూట్టు మినీ ప్రజలకు తక్కువ వడ్డీ తో గరిష్టంగా గోల్డ్ లోన్ ఇవ్వడం జరుగుతుందని,అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని అంతటి అన్నయ్య గౌడ్ కోరారు.అనంతరం చైర్మన్ అన్నయ్య గౌడ్ తో పాటు పలువురుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం సంగం రాష్ట్ర మాజీ అధ్యక్షులు అంజనీ దేవి ప్రసాద్, జోనల్ మేనేజర్ నవీన్, రీజనల్ మేనేజర్ ముప్పల రాజు, బ్రాంచ్ మేనేజర్ మంద సాయి శివకుమార్, తిరుపతి రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాండ్ల సత్యం సంస్మరణ

ఓదెల, ప్రభాతవార్త:



నేత్రదాత గాండ్ల సత్యం సంస్మరణ సభను నిర్వహించిన కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపిన ముఖ్య అతిథి ముద్దసాని కుమారస్వామి. జూనియర్ అసిస్టెంట్ (ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం.)సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి సోమవారం నేత్రదాత గాండ్ల సత్యం సంస్మరణ సభను వారి స్వగృహంలో కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను ముద్దసాని కుమారస్వామి చేతులమీదుగా భార్య లక్ష్మి ,తండ్రి పోశాలు, కుమారుడు రాజు, కూతురు రవళికి అందజేసి ధన్యవాదాలు తెలిపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత సత్యం కు పాల్గొన్న ఫౌండేషన్ ఓదెల మండల ప్రధాన కార్యదర్శి క్యాతం మల్లేశం అలాగే గోపతి రమేష్, చెరుకు తిరుపతి. అప్పని తిరుపతి. నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు తెలిపారు సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి ముఖ్య సలహాదారులు రమేష్ లు ధన్యవాదాలు తెలిపారు.


## నేటి నుంచి ద్విపుష్కర ప్రయుక్త వార్షిక బ్రహ్మోత్సవాలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:

యైటింక్లయిన్కాలనీలోని శ్రీ విశ్వ కర్మ శివాలయంలో నేటి నుంచి ఈ నెల 31 వరకు ద్విపుష్కర ప్రయుక్త వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు నాగులమల్యాల రాజమౌళి ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి బొజ్జ వెంకటస్వామి ఆచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహోత్సవాల్లో భాగంగా సహస్ర కలశ మహాకుంభాభిషేకం, విశ్వశాంతి మహాయజ్ఞం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ విశిష్ట అతిథిగా, గౌరవ అతిథులుగా జిఎం బండి వెంకటయ్య, సిఐ ఎన్.ప్రసాద్ రావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. మహాకుంభాభిషేకం, హోమం, కుంకుమ పూజలో పాల్గొనే భక్తులు ముందుగా ఆలయ కమిటీ వారిని, దేవాలయ ప్రధాన అర్చకులను సంప్రదించాలని, మహాకుంభాభిషేకంలో 1016 రూపాయలు పాల్గొను వారు రూ.516 రూపాయ చెల్లించి రశీదు తీసుకోవాలని, దాతల గోత్రనామాలతో విశేష పూజలు జరుగుతాయని తెలిపారు .

## ట్రినిటీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఆటానమస్) కళాశాలలో సక్సెస్ మీట్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బెంగళూరులోని ఐఐఎస్సి, ఐఐటి బాంబే సంయుక్తంగా నిర్వహించి ప్రతిష్టాత్మక కోడ్బాట్ హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫైనల్లో దేశ వ్యాప్తంగా రెండవ బహుమతి సాధించిన సందర్భంగా పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఆటానమస్) కళాశాలలో సక్సెస్ మీట్ను సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ట్రినిటి విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, డాక్టర్ ప్రొఫెసర్ సమ్మయ్య పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మమైన బెంగళూరులోని ఐఐఎస్సి, ఐఐటి బాంబే సంయుక్తంగా నిర్వహించి ప్రతిష్టాత్మక కోడ్బాట్ హ్యాకథాన్ 2025 మొదటి దశలో దేశవ్యాప్తంగా మొత్తం 64 జట్లు పాల్గొనగా, వాటిలో ట్రినిటీ నుండి 14 జట్లు ఎంపికయ్యాయి. చివరి దశకు 6 జట్లు వెళ్ళి, తమ సృజనాత్మకతను, సామాజిక బాధ్యతను చూపుతూ వినూత్న పరిష్కారాలను ప్రతిపాదించాయని తెలిపారు. అందులో కోడ్ టైటాన్ జట్టు సభ్యులు సయ్యద్ మాహిజబీన్, గోదారి వైష్ణవి, రాహుల్ పటేల్, బండారి కలసి ఆటిజం పిల్లలకు ఉపయోగపడే విజువల్ఫ్రెండ్లీ మెడికేషన్ మేనేజ్మెంట్ సిస్టం రూపొందించి దేశంలో రెండో బహుమతిని సాధించి,50వేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు అని, తద్వారా తమ కళాశాల తెలంగాణ తరఫున పాల్గొని దేశంలోనే రెండో స్థానంలో నిలవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా బహుమతిని సాధించి కళాశాల, తెలంగాణ ఖ్యాతిని పెంపొందించిన కళాశాల విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలలో కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, ఎస్ ఆర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ సమ్మయ్య, అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఎఓ సురేష్, హెచ్ఓడీలు డాక్టర్ నటరాజన్, స్వాతి లక్ష్మి, ఆర్అండ్డి కో ఆర్డినేటర్ అశోక్, రమ్య, అంబికా, పాషా, వంశీ తదితరులున్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల) లో ఇంటర్మీడియట్ తో పాటు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు జూలై 30 నుండి ఆగస్టు 3 వ తేదీ వరకు కౌన్సిలింగ్ నిర్వహించి మిగిలిన సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని కళాశాల తోపాటు పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో పాటు మంచి విద్యా బోధన ఉంటుందని ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి**

**రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్**

**ప్రభుత్వాన్ని కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త,** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కొండగట్టు ఆలయ ఉత్సవ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకుపల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని భూపాలపట్నం గ్రామంలో గ్రామ ఇంచార్జి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల అజయ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత పదిహేనులుగా ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్



చైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మాజీ వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, తోడేటి డేవిడ్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, కొట్టె అశోక్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, తోడేటి విద్యాసాగర్, బండారి అఖిల్, బత్తిని సాగర్, పెరుమాండ్ల రవి, చుప్ప శ్రీనివాస్, ఈర్ల స్వామి, చిలుక సంజీవ్, గోస్కుల కొమురెల్లి, చిలుముల స్వప్న, గుంటి స్వరూప, గర్షకుర్తి సునీత, జహంగీర్, పెద్ది రాజేందర్, కోలపురి శ్రీకాంత్, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, సంబోజి సునీల్, మచ్చ రమేష్, రాపెల్లి ఐలయ్య, పెరుక శ్రీనివాస్, కాసు వేణుగోపాల్ రాజు, మారం శ్రీనివాస్ యాదవ్, బండారి రాజేష్, ఇరుకుల్ల సంతోష్, చీకట్ల గంగరాజు, వడ్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల గురుకులాన్ని సందర్శించిన మండల విద్యాధికారి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను మండల విద్యాధికారి పి మోహన్ శుక్రవారం సందర్శించారు ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు సోమవారం ఉదయం బాలికల గురుకులాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించారు కూరగాయలను పరిశీలించారు తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు గురుకులంలో అందిస్తున్న భోజన వసతులను రుచికరమైన వంటలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ భోజన వసతులు బాగున్నాయని తెలిపారు ఈ సందర్భంగా మనం మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని సూచించారు ప్రతి విద్యార్థి విద్యపై శ్రద్ధ వహించాలని కోరారు సిక్ రూమును సందర్శించి వారితో మాట్లాడారు మెడిసిన్ అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు విద్యార్థుల సమాధానంతో తృప్తి చెందారు గురుకుల నిర్వాణపై సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్య క్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యతగా గుర్తించాలి

**ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్**

**చొప్పదండి ప్రభాతవార్త,**మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని రుక్మాపూర్ ఆదర్శ కళాశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ అన్నారు ఈ మేరకు శుక్రవారం నెహ్రూ యువ కేంద్రం, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్ లో మొక్కలు నాటారు. విదార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు గెలుపొందిన వారికి బహుమతులు పరదానం చేశారు .నవతరం యూత్ అధ్యక్షుడు జాగీరి సాయి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా చెట్లు నాటి వాటిని సంరక్షించాలని అప్పుడే మంచి వాతావరణం (కాలుష్యం లేనటువంటి) ఏర్పడానికి దోహద పడుతుందని సూచించారు.మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా అనూష్,వడ్లకొండ ఆకాష్,జేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల కస్తూర్బాలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర అడ్మిషన్లలో ఖాళీగా ఉన్న 29 సీట్ల గాను ఈనెల 30న స్పాట్ అడ్మిషన్లను స్వీకరిస్తున్నట్లు కస్తూర్బా ప్రత్యేక అధికారి స్రవంతి తెలిపారు, ఇంటర్ లో మొదటి సంవత్సరం కు గాను కంప్యూటర్ సైన్స్ గ్రూప్ లో అడ్మిషన్లు తీసుకోవడం జరుగు తుందని, ఆసక్తిగల బాలికలు స్పాట్ అడ్మిషన్ కు హాజరుకావాలని కోరారు, అంతేకాకుండా పాఠశాలలో 6 వ తరగతిలో 15 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఇందుకు ఆసక్తిగల విద్యార్థులు కూడా కస్తూర్బా విద్యాలయంలో జులై 30న నిర్వహించే స్పాట్ అడ్మిషన్ కు విద్యార్థులు తమ పూర్తి సర్టిఫికెట్లతో హాజరుకావాలని వివరాలకు సెల్ నంబర్ 9550710567 లో సంప్రదించాలని ప్రత్యేకాధి స్రవంతి కోరారు

## క్షతగాత్రులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్**

**చొప్పదండి 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ**



**చొప్పదండి, ప్రభాతవార్త,** క్షతగాత్రులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని,108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ పేర్కొన్నారు. సోమవారం చొప్పదండి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను జిల్లా మేనేజర్ ఇమ్రాన్ తో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లో వైద్య పరికరాల పనితీరు, ఔషధాల పరిశీలన, రికార్డుల తనిఖీ నిర్వహించి క్షతగాత్రులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా సిబ్బంది పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంకితభావంతో పనిచేసే ప్రతి ఉద్యోగికి గుర్తింపు ఉంటుందని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ అన్నారు. చొప్పదండి మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ లో పైలట్ లుగా విధులు నిర్వహిస్తున్న దీకొండ సుధాకర్, ఎనగందుల శ్రీనివాస్ లకు స్టార్ పైలెట్ లు గా గ్రీన్ హెల్త్ సర్వీసెస్ జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ గుర్తించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ ఇమ్రాన్ తో కలిసి ప్రశంసా పత్రాలను ఇరువురి పైలెట్లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ఉద్యోగాలకన్నా 108 లో విధులు నిర్వహించడం భిన్నమని సేవా దృక్పథం, అంకితభావంతో పని చేయడం 108 సిబ్బందికే చెల్లు తుందని అన్నారు. చొప్పదండి 108సేవల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది మురళి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## నేడు మల్యాల పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో మంగళవారం రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మల్యాల విద్యుత్ ఏ ఈ దయానంద్ తెలిపారు, మల్యాలలోని బ్లాక్ ఏరియా ,సబ్ రిజిస్ట్రేషన్ ఏరియా, కొత్తపేట, మార్కండేయ గుడి రోడ్డు, గుడిపేట రోడ్డు, వాణి నగర్, పంపు ఏరియా, అంగడి బజార్, తూర్పు వాడ తదితర ప్రాంతాలలో విద్యుత్ మరమ్మతు పనులను చేపడుతున్నందున ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ అంతరాయం కు వినియోగదారుల సహకరించాలని ఆయన కోరారు,

**రాంపూర్ సబ్ స్టేషన్ పరిధిలో,,,,,**

మంగళవారం రోజు మండలంలోని రాంపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నూతన బ్రేకర్ మరమత్తు పనులు చేపడుతున్నందున రాంపూర్ ఓబులాపూర్ వడ్డెర కాలనీ గ్రామాలకు మధ్యాహ్న ఉదయం 12 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడుతున్నందున వినియోదారులు సహకరించాలని రామన్నపేట ఏఈ ఆకునూరి శ్రీనివాస్ కోరారు,

## మద్దుట్ల లో విద్యుత్ అధికారుల పొలంబాట



**మల్యాల, ప్రభాతవార్త** వర్షాకాలంలోవ్యవసాయదారులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ అధికారులు అవగాహన కల్పించారు , మంగళవారం మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో పొలంబాట కార్య క్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు రైతులతో కలిసి ప్రమా దాలు గురికాకుండా తీసుకో వలసిన జాగ్రత్తలను వివరించారు, అంతే కాకుండా రైతులు లో వోల్టేజ్ సమస్య తలెత్తకుండా మోటార్లు కాలి పోకుండా వ్యవసాయ బావుల వద్ద తప్పనిసరిగా నాణ్యత కలిగిన కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితిలో విద్యుత్తు సిబ్బంది అనుమతి లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను తాకవద్దని ఏపీ స్విచ్ వంటి చేపట్ట రాదని ఎటువంటి సమస్య ఉన్న వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని, విద్యుత్ సిబ్బంది తగు జాగ్రత్తలతో సమస్యల పరిష్క రించటానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు, కార్య క్రమంలో రామన్నపేట ఏఈ అకునూరి శ్రీనివాస్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## రత్న సాగర్ లో నవోదయ కోచింగ్

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ నవోదయ ఐఐటి కోచింగ్ సెంటర్ లో ఆగస్టు 4 నుండి నవోదయ కోచింగ్ ను ప్రారంభిస్తున్నట్లు రత్నం సాగర్ కోచింగ్ సెంటర్ వ్యవస్థాపకులు భక్తసాగర్ డైరెక్టర్ సంబోజి శేఖర్ తెలిపారు నవోదయ లో ఆరో తరగతి ప్రవేశానిగాను నిర్వహించే ప్రవేశపరీక్షకు సన్నద్ధులను చేసేందుకు ఐదో తరగతి విద్యార్థులకు నవోదయ శిక్షణను అందిస్తున్నట్లు తెలిపారు గత సంవత్సరం తమ రత్నసాగర్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించగా రెండు సీట్లను కైవసం చేసుకున్నామని తెలిపారు విద్యార్థులకు సీబీఎస్ఈ శిక్షణ అందిస్తామని విద్యా రంగంలో సుదీర్ఘఅనుభవం కలిగిన ఉపాధ్యాయులతో ప్రత్యక శిక్షణ ఉంటుందని తెలిపారు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి అని ఆసక్తి కల విద్యార్థులు తమ కోచింగ్ సెంటర్ ను సందర్శించి తమ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు నవోదయ కోచింగ్కువచ్చే పిల్లలకు హాస్టల్ వసతిని కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు

# మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**చందుర్తి జూలై 27 ప్రభాతవార్త**

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రామన్నపేట మాజీ సర్పంచ్ భీమరాజు కళ్యాణి కనకరాజు అన్నారు, చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో డ్వాక్రా మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భీమరాజ్ కనకరాజ్, మహిళా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు భీమరాజ్ కళ్యాణి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు సోమవారం పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, పావుల వడ్డీ రుణాలు అందిస్తుందన్నారు, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్ ప్రయాణం రైతులకు ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు, వేములవాడ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆది శీనన్న



ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయన్నారు, అభివృద్ధి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు, ఈ కార్యక్రమంలో చింతం ముత్తయ్య, బుర్ల శ్రీనివాస్, తిప్పని నర్సయ్య, తిప్పని పెద్ద శంకర్, తిప్పని లింగయ్య, దుమ్మ శంకర్ బొడ్డు శంకర్ భీమరాజ్ శ్రీనివాస్, చేనవేని బాబు, తిప్పని మహేష్, పోతరాజు నరేష్, లింగాల లింగయ్య, దుమ్మ ఆనంద్, బుర్ల మల్లేశం, ఎరుపుల లావణ్య, తిప్పని రాణి, గంగోత్రి, భీమరాజ్ దేవవ్వ, జీడి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల ప్రాణాలను కాపాడేందుకు వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించాలి

### - విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి గడప కిషోర్ రావు డిమాండ్

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల ప్రాణాలను కాపాడేందుకు వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించాలని విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి గడప కిషోర్ రావు డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైన తరువాత ఆలయ పరిసరాల్లో పాములు తరుచుగా సంచరిస్తున్నాయని, బీమేశ్వరాలయం, పార్వతీపురం, బీమేశ్వర సదన్, లడ్డూ కౌంటర్, పిఆర్ఓ కార్యాలయం, గోశాల వద్ద పాములు కనిపిస్తున్నాయని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భక్తులు, ఆలయ సిబ్బంది ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని, చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉందని, వెంటనే స్నేక్ క్యాచర్లను నియమించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అంతేగాకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో క్రమం తప్పకుండా పురుగు మందులు చల్లడం, గడ్డి పొదలను తొలగించడం, రాత్రివేళల్లో సిబ్బంది పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలు కూడా తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు.



# రాజన్న చెంత భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి చెంత భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణ మాసం మొదటి సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. శ్రావణ సోమవారం కావడంతో స్వామివారికి ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. సాయంత్రం కల్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన గావించారు. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**ప్రభాతవార్త కోనరావుపేట**

మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోనరావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలో ఈనెల 30న జిల్లా కేంద్రంలోని కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మాదిగ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్నుఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూవ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ ఆత్మీయ సమ్మేళనంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు ఎమ్మెల్యేలను సన్మానించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమాన్ని మాదిగల అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పశువుల పోచయ్య బొల్లె దేవయ్య తైదల రాజయ్య లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



# నిత్యాన్నదాన సత్రానికి భక్తుని రూ.లక్ష విరాళం

**వేములవాడ, ప్రభాతవార్త.**



నిజామాబాద్ పట్టణానికి చెందిన మమత రాజేందర్ వారి కుమార్తె కుమారి జి.రష్మిక పేరున ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ మేరకు సోమవారం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి.శ్రవణ్ కుమార్‌కు ఈ విరాళాన్ని అందించారు. అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలియజేశారు.

# బ్రహ్మణ నిత్యాన్న సత్రంలో బోరు పనులు ప్రారంభం

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడలో నిర్మాణం జరుగుతున్న బ్రాహ్మణ నిత్యాన్న సత్రంలో బోరు ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు సోమవారం బోర్ ఏర్పాటు పనులను బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రికి ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మణ సత్రం నిర్వహకులు, బిజెపి పట్టణ శాఖ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

# బీఆర్ఎస్ పాలనలో పేదలకు సంక్షేమ ఫలాలు

### -బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు ఈర్లపల్లి రాజు

**చందుర్తి జులై 28 ప్రభాతవార్త**



బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, కాంగ్రెస్ పాలనలో పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఈర్లపల్లి రాజు అన్నారు, చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బాలింతలకు కేసిఆర్ కిట్లను ఆయన సోమవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతంలో తో పాటు పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి అయిన నిరుపేదలకు కెసిఆర్ కిట్లను ఇచ్చేవారని గుర్తు చేశారు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కిట్లను ఇవ్వకపోవడంతో నిరుపేదలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, ఇప్పటికైనా కేసీఆర్ కిట్లను యధావిధిగా కొనసాగించాలన్నారు, కెసిఆర్ పాలనలో పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు మంగళం పాడిందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ నాయకులు పడిగల శ్రీనివాస్, నగరం శంకర్, ఎన్నం శ్రీధర్, పోతరాజు శేఖర్, మోత్కుపల్లి రాజమల్లు, బోదాసు గంగయ్య, ఐరిని రవి,, శ్రావణ్, రాములు, అఖిలేష్, వెంకటేష్, రాజు, గున్ని, ప్రేమ్, సుధీర్, హేమంత్, బాలింతలు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త**



బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లోకి వెళ్లి బీజేపీ కార్యకర్తలను గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ పాల్గొన్నారు. గ్రామ గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం రోజున అనగా 30న హరిహర వీరమల్లు సినిమా సనాతన ధర్మాన్ని చక్కగా వివరించడం జరిగింది హిందుత్వం ఐక్యత ఎంత అవసరమో తెలియజేస్తున్న సినిమాను అని బిజెపి పట్టణ శాఖ సమావేశంలో నాలుగు షోలు ఉచిత ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందని పట్టణంలోని అందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కుటుంబ సమేతంగా ఈ సినిమాను వీక్షించి హిందు ధర్మం సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు పాత్రులు కాగలరని కోరుతు న్నారు. ఈ సమావేశం పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు రేగుల మల్లికార్జున్ చంటి రాజ్ కుమార్ అడ్వకేట్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**204 పండ్ల మొక్కలను నాటిన సింగరేణి సిఅండ్ఎండి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం సోమవారం కొత్తగూడెం బంగ్లా ఏరియాలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా 204 మొక్కలను స్వయంగా నాటారు. 2019 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ నాడు 108 మొక్కలు నాటి అప్పటి నుండి తాను ఒక్కరే సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో మొక్కలు నాటుతూ వస్తున్నారు. సోమవారం నాడు నాటిన మొక్కలతో కలిపి ఆయన ఇప్పటి వరకు 19,775 మొక్కలను నాటడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటే కార్యక్రమంలో కార్మికులను ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను కూడా భాగస్వామ్యులను చేయాలని,పర్యావరణం పట్ల గల అభిమానంతోనే



తాను మొక్కలు నాటుతూ వస్తున్నానని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ సంస్థల బాధ్యతగా భావించకూడదని, ప్రతి ఒక్కరూ తనవంతుగా కనీసం మూడు మొక్కలు నాటాలన్నారు.పండ్ల మొక్కలను పెంచడానికి ఎవరైనా ముందుకొస్తే వాటిని సింగరేణి సంస్థ ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సమీప గ్రామాలలో 2 కోట్ల 29 లక్షల పండ్ల మొక్కల్ని ప్రజలకు పంపిణీ చేశామని, సమీప గ్రామాల్లో ప్రజలు వీటిని పెంచుతూ ఫలాలను పొందుతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటికి ఐదు కోట్ల 47 లక్షల మొక్కలను 15,231 హెక్టార్లు నాటి వాటి బోనాలుగా పెంచుతుందని తెలియజేశారు. భావి తరాల వారికి మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని, మొక్కలు పెంచితే అవి వారికి ఆస్తులు కన్నా గొప్పదైన పచ్చని వాతావరణం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డైరెక్టర్ ఈఅండ్ఎం డి.సత్యనారాయణరావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి. సూర్యనారాయణ,డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కే.వెంకటేశ్వర్లు, జీఎం సిపిపి ఎ.మనోహర్, జీఎం ఎన్విరాన్మెంట్ బి.సైదులు, వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు ఎన్.రాధాకృష్ణ, ఎ.రవికుమార్, పి.ఎలీషా, డి.శ్రీనివాస రావు, జివి కిరణ్ కుమార్,సిహెచ్.లక్ష్మీనారాయణ, డి.వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు తదితరులున్నారు.

## కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించకపోవడంతో ఓబీసీలకు రిజర్వేషన్లు అమలు జరిగే పరిస్థితి లేదు

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య**

**శ్రామిక్ భవన్‌లో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రం ఓబిసిలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కానీ, రాష్ట్రపతి కానీ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లును ఆమోదించక పోవడంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబిసిలకు రిజర్వేషన్లు అమలు జరిగే పరిస్థితి లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రెండవ రోజు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు గోదావరిఖనిలోని శ్రామిక్ భవన్‌లో జరిగాయి.ప్రిన్సిపల్‌గా ఎన్.బిక్షపతి వ్యవహరించిన ఈ శిక్షణ తరగతులకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య పాల్గొని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు పార్టీ 24 వ మహాసభ దిశా నిర్దేశంలో పెద్దపల్లి జిల్లాలో ప్రణాళిక అమలుకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఏడాదిన్నర గడిచిపోయినప్పటికీ స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహణ హైకోర్టు సెప్టెంబర్ లోపు నిర్వహించాలని రాష్ట్ర






ప్రభుత్వాన్ని ఆదేశించిందని, కానీ ఈ ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడే అవకాశం ఉన్నదని, ఎందుకంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోవడం వలన తెలంగాణ రాష్ట్రం నుంచి పార్లమెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో పాటు 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలను ఎన్నుకున్నప్పటికీ వారు ఎలాంటి ప్రయత్నం చేయకపోవడం మూలంగా బిసిలకు బిజెపి ద్రోహం చేస్తుందని భావించాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా వారు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి బిల్లు ఆమోదం పొందే లాగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పక్షాన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు అద్దె భవనాలు, సౌకర్యాల లేమితో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొస్తే వాటి దశను మారుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినప్పటికీ నేటికీ విద్యార్థులు ఫుడ్ పాయిజన్తో చనిపోవడం, అనారోగ్యానికి గురికావడమో జరుగుతుందని అన్నారు.ఇటీవల హుజూరాబాద్‌లో విద్యార్థులను ఎలుకలు కరవడంతో ఆస్పత్రి పాలయ్యారని,అలాగే నాగర్ కర్నూల్‌లోని గురుకుల పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో 111 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురికావడం జరిగిందని, ఎన్నో ఆశలతో విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాలలో తమ పిల్లలను చేర్పించిన వారికి దుఃఖాన్ని మిగిలిస్తున్నదని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి తగిన నిధులు కేటాయించి,గురుకుల పాఠశాలలో సౌకర్యాలు, ఆరోగ్యకరమైన,పౌష్టిక ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యం రావు,ఎ.మహేశ్వరి, వేల్పుల కుమారస్వామి, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి, బూడిద గణేష్, మెండే శ్రీనివాస్, టి.రాజారెడ్డితోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న 50 మంది పార్టీ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎసిపి గజ్జి కృష్ణను పరామర్శించిన ఆరెల్లి మల్లేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ పరామర్శించారు. పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ తండ్రి ఐలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం కన్నుమూశారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారంలోని ఓ పంక్షన్ హాల్‌లో జరిగిన దశ దిన పెద్ద కర్మలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు ఆరెల్లి మల్లేష్ పాల్గొన్నారు. ముందుగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణను పరామర్శించారు. అనంతరం ఐలయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు జైసెట్టి రాజు, కలవేన రాజేందర్, పిల్లి రమేష్, న్యాయవాదులు సిరిమల్ల అనిల్, అవినాష్ తదితరులున్నారు

## పల్లె పకృతి వనం వెల్ది గ్రామం జిల్లాలోనే ఆదర్శం

**డి ఎల్ పి ఓ హరికిషన్**

**మానకొండూర్, ప్రభాతవార్త :**

పల్లె ప్రకృతి వనం వెల్ది గ్రామం జిల్లాలోని ఆదర్శంగా నిలిచిందని ప్రతి గ్రామం ఆదర్శంగా తీసుకోవాలని డిఎల్‌పిఓ హరికిషన్ అన్నారు. సోమవారం మానకొండూరు మండలం వెల్ది గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆప్ తనిఖీల్లో భాగంగా డిఎల్‌పిఓ హరికిషన్ గ్రామపంచాయతీ కార్యాలయాన్నిసందర్శించారు.అలాగే గ్రామంలోని నర్సరీకేంద్రం, సిగ్రిగేషన్ షెడ్, పల్లెప్రకృతివనంను జిల్లా అధికారి సందర్శించారు.పల్లె ప్రకృతి వనంలో ఉన్న వివిధ రకాల పండ్ల మొక్కలు,పూలమొక్కలు,ఔషధమొక్కలు, ఆకుపచ్చని పచ్చదనంతో దర్శనమించిన చెట్లను చూసి చాలా బాగున్నాయని,ఇలా జిల్లాలోనే వెల్ది, వెలిచాల గ్రామ లోని పల్లె ప్రకృతి వనం జిల్లాలో రెండు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.పల్లె ప్రకృతి వనంలో ఆవరణ అంతా క్లీన్ అండ్ గ్రీన్ గా చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లోని ప్రజలు కుటుంబ సమేతంగా పల్లె ప్రకృతి వనంలో వన భోజనాలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ఆడుకునే విధంగా పార్క్ లోఆట వస్తువులు కూడా చాలా బాగున్నాయని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మేందర్ ను అధికారి ప్రత్యేకంగా అభినందించారు.వెల్ది గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని కరీంనగర్ జిల్లా ప్రతి గ్రామం ఆదర్శంగా తీసుకోవాలన్నారు.వనమహోత్సవం లో కార్యక్రమంలో భాగంగా డిఎల్‌పిఓ మొక్క నాటారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, టీఏ సత్యానంద్,ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మేందర్, మహేందర్, జి పి సిబ్బంది పాల్గొన్నారు

# మంథని వార్త

## ఆరు బయట చెత్త వేస్తే జరిమానాలు తప్పవు

**పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఆరు బయట చెత్త వేస్తే జరిమానాలు తప్పవని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ హెచ్చరించారు. పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ చెరువు) పైన చెత్త వేసినందుకు పట్టణానికి చెందిన వ్యాపారికి రూ.11వేల జరిమానాను మున్సిపల్ అధికారులు సోమవారం విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు, వ్యాపారస్థులు రోడ్లపైన, డ్రైనేజీలో గాని, ఎస్ఆర్ఎస్‌పి కాలువల వెంబడి, ఎల్లమ్మ చెరువులో చెత్త వేయవద్దని, అదే విధంగా రాత్రి వేళ బైకులపైన చెత్తను తీసుకవచ్చి రోడ్లపైన వేయడం జరుగుతుందని, అలా వేస్తే వారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి చెత్తను అందించి పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ ,జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, ప్రదీప్ పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో 135 టన్నుల యూరియా

**మండల వ్యవసాయాధికారి జె.అనూష**

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండల పరిధిలో 135 టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి జె.అనూష తెలిపారు. మండలంలోని ఎరువుల దుకాణాల్లో సోమవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. స్టాక్ వివరాలు తెలుసుకొని, రిజిస్టర్లను పరిశీలించారు. ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఎరువులు దుకాణాల నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి అవసరాల మేరకే యూరియా కొనుగోలు చేయాలని, ఎవరూ కూడా ముందుగానే ఎక్కువ యూరియాను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని సూచించారు.

## సంస్మరణ సభను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త కొనరావుపేట



కామ్రేడ్ దేవలపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి ల సంస్మరణ సభను విజయవంతం చేయాలని మరిమడ్ల గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఈనె 31న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాభారతి హాల్లో జరిగే కామ్రేడ్ దేవరపల్లి వెంకటేశ్వరరావు నాగిరెడ్డిల సంస్మరణ సభ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సభను కార్మికులు కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జింక సుధాకర్ కుమ్మరి దిలీప్ కుమ్మరి తిరుపతి జింక రాజేందర్ రాజు వెంగలి అంకయ్య రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## అందుబాటులో 135 టన్నుల యూరియా

- రైతులు అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయాలి
- మండల వ్యవసాయాధికారి జె.అనూష
- ఎరువులు దుకాణాల్లో తనిఖీలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల పరిధిలో 135 టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి జె.అనూష తెలిపారు. మండలంలోని ఎరువుల దుకాణాల్లో సోమవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. స్టాక్ వివరాలు తెలుసుకొని, రిజిస్టర్లను పరిశీలించారు. ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఎరువులు దుకాణాల నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి అవసరాల మేరకే యూరియా కొనుగోలు చేయాలని, ఎవరూ కూడా ముందుగానే ఎక్కువ యూరియాను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త దుంపట మహేష్ ఆదివారం మృతిచెందగా మృతుడి కుటుంబానికి బిజెపి రాష్ట్ర నాయకుడు రాం సుధాకర్ రావు పక్షాన రూ.5 వేలు సాయం అందించారు. మృతుడి కుటుంబానికి తక్షణ సాయం కింద పంపించిన నగదును గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ .5 వేలను అందజేశారు.

## మానవత్వం చాటుకున్న బండ వేణు మిత్ర బృందం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



నిరుపేద కుటుంబానికి చెందిన రామిని వరలక్ష్మి కి బండ వేణు మిత్ర బృందం తరుపున 25 కేజీల రైస్ బ్యాగ్ ను మరియు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది రామిని వరలక్ష్మి యొక్క పరిస్థితి చూసి బండ వేణు మిత్రబృందం చలించి ఆమె కుటుంబానికి సహాయం చేయాలని అనిపించి బండ వేణు వారి మిత్రబృందం అందరు కలిసి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఇలాగే ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని బండవేణు మిత్ర బృందం తెలియజేశారు ఈ సేవా కార్యక్రమంలో బండ వేణు, సింహాచలం హరీష్, చేకుర్తి నవీన్, కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్,టీ గ్యారేజ్ ప్రవీణ్, మామిడి రాములు, కట్కమ్ అనిల్ ,బండవేణు మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలోని పాడి రైతులను ఆదుకోవాలి

**ప్రభుత్వం ప్రతి లీటరు పై ప్రోత్సాహకంగా రూ.5 కల్పించాలని రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో రైతులు అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుండగా వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమతో రైతుల కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూరేలా ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పాలనా దక్షతతో రైతులు పాడి పరిశ్రమ అడుగులు వేసేలా చర్యలు చేపట్టుతూ రైతాంగానికి రూ. 2లక్షల వరకు రుణమాఫీతోపాటు రైతు భరోసా ప్రతి ఎకరాకు ప్రతి పంటకు రూ.6000 ప్రోత్సాహం మరోవైపు వరి ధాన్యం సన్నరకాలకు మద్దతు ధరకు తోడు ప్రతి క్వింటాల్కై అదనంగా రూ.500 బోనస్ అందిస్తూ దేశంలోనే అత్యధికంగా వరి ధాన్యం ఉత్పత్తిలో మొదటి స్థానంలో నిలువడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది 2023లో ఆవు పాలు ధర లీటరుకు రూ.46 ఉండగా ఒకవైపు ఆవులు గేదెల దాన ధరలు గతంలో పోల్చితే దాదాపు దానా ధరలు రెట్టింపు కాగా పాడి రైతులను ప్రోత్స హకాలు అందించి ఆదుకోవాల్సిన డైరీల నిర్వాహకులు కరీంనగర్ కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ఏకంగా ఆవు పాలు ప్రతి లీటరు రూ.11 తగ్గించి ప్రస్తుతం ఆవు పాలు కేవలం రూ.35 కే కొనుగోలు చేయడంపై పాడి రైతులు తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటుండడంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10మందికి పైగా పాడి రైతులు ఆత్మహత్య చేసుకోవడం పాడి పరిశ్రమ సంక్షోభానికి అద్దం పడుతోందని ఒకవిధంగా స్థానికంగా పాల సేకరణ ధర తగ్గింపునకు ఇతర రాష్ట్రాల నుండి ఇబ్బడి ముబ్బడిగా ప్యాకెట్ రూపంలో మన వద్ద ఉత్పత్తి వ్యయం కన్న తక్కువ ధరకు సరఫరా చేయటంతో మార్కెట్ లో మన ఉత్పత్తిదారులు మిల్క్ ప్రొక్యూర్మెంట్ సొసైటీస్ తట్టుకోలేక పాల ఉత్పత్తి రైతులకు ప్రొక్యూర్మెంట్ ధర తగ్గించటమవుతున్నది వాస్తవముగా ఇతర రాష్ట్రాల నుండి సరఫరా చేయబడే పాలు తక్కువ ధరకు లభించడం వాటి నాణ్యత లోపించటం కెమికల్ మిక్సింగ్ తో కల్తీకి పాల్పడటం జరుగుతుంది ఇతర రాష్ట్రాల నుండి సరఫరా చేయబడే పాలలోని కల్తీని నివారించ లేనిచో మన పాడి రైతులకు సమస్యలు తప్పవని కావున ఆ దిశగా ఇతర రాష్ట్రాల నుండి సరఫరా చేయబడే మిల్క్ ట్రాన్స్పోర్టేషన్ రవాణాపై నిఘా ఉంచి ఎక్కడికక్కడ చెకింగ్ పరీక్షల ద్వారా ఇట్టి పాల కల్తీని నివారించుటకు చర్యలు చేపట్టలని వాస్తవముగా గత ప్రభుత్వం పాడి రైతుల ప్రోత్సాహనికి ప్రతి లీటర్ పాలకు రూ.4 ఇన్సెంటివ్ ప్రోత్సాహకము కల్పించటము జరుగుతుందని చెప్పినప్పటికీ కరీంనగర్ జిల్లా కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా సేకరింపబడే పాలకు ఏవిధమైన ప్రోత్సాహకము కల్పించలేకపోవుట బాధాకరమని అన్నారు రాష్ట్రంలో డి. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినటువంటి ఎన్నికల మేనిఫెస్టో కమిటీ వ్యవసాయానికి అనుబంధంగా పాడి రైతులను ప్రోత్స హించాలనే భావనతో ప్రతి లీటర్ పాలపై రూ. 5 ప్రోత్సాహం కల్పించబడుతుందని పేర్కొన్న విషయం తెలిసిందే ఈ పరిస్థితులలో రాష్ట్రంలో రైతాంగానికి వ్యవసాయానికి అనుబంధంగా సంక్షోభంలో ఉన్న పాడి పరిశ్రమను ప్రోత్స హించటానికి మన ఎన్నికల ప్రణాళికలో పేర్కొనబడిన విధంగా, పాల ఉత్పత్తిదారులకు ప్రతి లీటర్ పై రూ.5 ప్రోత్సాహము కల్పించటముతోపాటు ఇతర రాష్ట్రాల నుండి సరఫరా చేయబడే పాల కల్తీ నివారణకు పటిష్టమైన ఫుడ్ అడల్ట్రేషన్ విభాగాన్ని ఏర్పాటు చేసి కల్తీ అరికట్టుతు స్థానిక పాల ఉత్పత్తిదారులను ఆదుకోగలరని ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి తన లేఖలో కోరారు

# ధర్మపురి వార్త

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



రాఘువపట్నం గ్రామానికి చెందిన ఇంటి పెద్దను కోల్పోయిన ఇరు కుటుంబాలకు పద్మశాలి మండల సంఘం సభ్యులు అండగా మేమున్నామంటూ ఆర్థిక సహకారం అందించి మానవత్వం చాటుకున్నారు. రాఘవపట్నం గ్రామానికి చెందిన ఒడ్నాల మల్లేశం , కొలిపాక రాజేశం లు అనారోగ్యం ఇతర కారణాల తో కొద్దిరోజుల క్రితం మృతి చెందగా గొల్లపల్లి పద్మశాలి మండల సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆర్థిక సహకారం అందించి అండగా ఉండాలని కోరారు.మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తి తో ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలన్నారు.మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించిన దాతలకు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్,రాపల్లె మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, మండల పద్మశాలి సంఘం కార్యదర్శి అంకం భూమయ్య, గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి, కోశాధికారి అంకం లింబాద్రి, రాఘవపట్నం మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల ఆంజనేయులు,పద్మశాలి సంఘం అధ్యక్షులు వెంగల్ దాస్ మల్లేశం, ప్రధాన కార్యదర్శి అంకం గణేష్, కొలిపాక రాజేశం, కొలిపాక నారాయణ, కొలిపాక రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జెలెందర్ ఆధ్వర్యం లో మండలం లోని గుంజపడుగులో పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కార్యకర్తలను ఉద్దేశించి నాయకులు మాట్లాడారు గ్రామాలలో అభివృద్ధి కావాలంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన నాయకులనే గెలిపించాలని రాష్ట్రం లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు.కాంగ్రెస్ పాలనలో పొలాలకు ట్రాన్స్ఫార్మర్ కూడా అందుబాటులో లేక నారు మడులు ఎండుతున్నాయని అన్నారు. ఎరువులు కొరకు క్యూ కడుతున్నారని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ గందె వేణు మాధవరావు,మాజీ ఎంపిపి నక్క శంకరయ్య,వైస్ ఎంపిపి ఆవుల సత్యం,మాజీ సర్పంచ్ లు నేరెళ్ల గంగరెడ్డి,కొత్తూరు రవి,అలిశెట్టి రవీందర్,బలభక్తుల కిషన్, ఎరవేని రమేష్,నల్ల శ్యాం,కందుకూరి సత్తయ్య, కొక్కు అంజనేయులు,కందుకూరి చిరంజీవి, మాజీ మార్కెట్ చైర్మన్ క్యాపెల్లి హనుమాన్లు, మాజీ ఎంపిటిసి తూర్పాటి రవి,ఫాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్, నాయకులు ఒరగంటి అశోక్ రావు ,బోయపోతు గంగాధర్,గోలి గంగరెడ్డి,బొలిశెట్టి రాజిరెడ్డి, కలకోట సత్యం, బోయపోతు వనిత,రంగు మహిపాల్, పాలవేని పోచన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమం

ఎండపల్లి, ప్రభాతవార్త

మండలంలోని గుల్లకోట క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులకు గుల్లకోట రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నేడు దృశ్య శ్రావణ సౌకర్యం ద్వారా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు, వారు మాట్లాడుతూ అన్నదాతలకు సాగులో సలహాలు సూచనలు అందించేందుకు ప్రభుత్వం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తూ వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా పంటల సాగుకు సూచనలు సలహాలు ఇస్తారని , ఈ కార్యక్రమాన్ని క్లస్టర్ పరిధిలోని రైతులు వీక్షి ంచి వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్,, విస్తరణ అధికారులు కోరుతున్నారు

# వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**-ఇంటింటి ఆరోగ్య సర్వే పూర్తి చేయాలి**
**-వరద నీరు నిలవకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి**
**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు, సెక్టార్ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎరువుల క్రయవిక్రయాలను ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని నివేదిక సమర్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. వర్షాలు కురిసినప్పుడు తరచుగా ముంపునకు గురవుతున్న కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా, రాంనగర్, జగిత్యాల రోడ్డును సోమవారం పరిశీలించారు. గంగాధరలోని ఎరువుల దుకాణాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నగరంలో వరద నీరు నిలిచేందుకు గల కారణాలను, నివారణ చర్యలను ప్రత్యేక అధికారికి వివరించారు. సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ మునిసిపల్, రోడ్డు భవనాల శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో ముంపు ప్రాంతాలను గుర్తించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజీల నిర్మాణం, వరద నీరు త్వరగా వెళ్లేందుకు గల మార్గాలను అన్వేషించాలని, అసంపూర్తిగా ఉన్న నాళాలు, కల్వర్టులను పూర్తి చేయాలని సూచించారు. ప్రత్యేక అధికారి వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులు ఉన్నారు. ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ: గంగాధరలోని సాయినాథ్ ఎరువుల దుకాణంలో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ తనిఖీలు నిర్వహించారు. కొనుగోళ్ల రిజిస్టర్, ఎరువుల నిలువలు పరిశీలించారు. రోజువారి అమ్మకాలు, గత సంవత్సరం ఈ సమయానికి మండలంలో జరిగిన మొత్తం అమ్మకాలు తదితర వివరాలను గురించి వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతు వివరాలు, కొనుగోలు పరిమాణం, ఫోన్ నెంబర్ రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్లోనూ ఎరువుల అమ్మకాలు, స్టాక్ వివరాలను వెనువెంటనే పూర్తి చేయాలన్నారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారులు దుకాణాల వారీగా నిఘా ఉంచాలని, నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ అవసరానికి మించి ఎరువులు వాడకుండా, భూమి స్వభావం దెబ్బతినకుండా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ సందర్శించారు. ఓపి, ఐపి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. దోమల వల్ల కలిగే వ్యాధులు, నివారణ చర్యలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించి ఇంటింటి ఆరోగ్య సర్వే పూర్తి చేయాలని, గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి విస్తృతంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గత సంవత్సరం ఏ ప్రాంతాల్లోనైతే ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయో ఆ ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అన్ని రకాల మందులను స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అన్ని సౌకర్యాలు ఉన్నందున ఐపీలు పెంచి ఇక్కడే చికిత్స అందించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రత్యేక అధికారి వెంట రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము, అధికారులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**ట్రాక్టర్ ఇసుక రవాణకు 1500 కంటే ఎక్కువ ఛార్జ్ చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని , ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షి ంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ సమీక్షి ంచి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం 8 వేల 811 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5011 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 1485 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 122 గోడల దశ వరకు, 50 ఇండ్లు రూఫ్ వరకు నిర్మాణం జరిగాయని తెలిపారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ లో సర్వే వివరాల నమోదు రెండు రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోనే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, మోడల్ స్కూల్స్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉన్నాయా, నీరు నిల్వ ఉంటుందా, విద్యార్థులకు అందించే ఆహార , త్రాగునీటి నాణ్యత, ఎలా ఉంది వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల నుండి వచ్చే పాల రవాణపై నిఘా ఏర్పాటు చేసి కల్తీని గుర్తించాలి

**- పాడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహాకం అందించాలి**
**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

సారంగాపూర్ ప్రభాత వార్త:





తెలంగాణ రాష్ట్రం లో పాడి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ద్వారా ప్రతీ లీటర్ కు రూ.5 ప్రోత్సాహకంగా అందించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు మండలంలోని లక్ష్మీ ్దేవిపల్లి గ్రామంలో పాడి పరిశ్రమను సోమవారం పరిశీలించి వివరాలు తెల్సుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం రైతాంగానికి రూ.2లక్షలు రుణమాఫీ, రైతు భరోసా, సన్న రకాలకు రూ.500 బోనస్ అందిస్తుందన్నారు. అదే విధంగా వ్యవసాయంలో భాగమైన పాడి రైతులకు కూడా పాల ఉత్పత్తిలో ప్రతీ లీటర్ కు రూ.5 ప్రోత్సకంగా ప్రభుత్వం అందించాలని సూచించారు. స్థానికంగా పాల సేకరణ ధర తగ్గింపునకు ఇతర రాష్ట్రల నుండి ఇబ్బడి ముబ్బడిగా ప్యాకెట్ల రూపంలో మన వద్ద ఉత్పత్తుల కన్న తక్కువ ధరకు సరాఫరా చేయడంతో మర్కెట్లో మన ఉత్పత్తిదారుకు తట్టుకోలేక పాల ఉత్పత్తి రైతులకు ప్రొక్యూర్మెంట్ ధర తగ్గించటం అవుతుందన్నారు. ఇతర రాష్ట్రల నుండి సరాఫరా చేయబడే పాలలోని కల్తీని నివారించాలని, దీని కోసం ఇతర రాష్ట్రల నుండి వచ్చే పాల ట్రాన్స్పోర్ట్ రవాణపై నిఘాను ఉంచి ఎక్కడికక్కడ చెకింగ్ పరీక్షలు నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలోని రైతాంగానికి, వ్యవసాయానికి అనుబంధంగా సంక్షోభంలో ఉన్న పాడి పరిశ్రమను ప్రోత్సహించడానికి ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నట్లు పాల ఉత్పత్తిదారులకు ప్రతి లీటర్ పై రూ.5 పోత్సహకంఖి కల్పించాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే పాల కల్తీ నివారణకు పటిష్టమైన ఫుడ్ అడల్ట్రేషన్ విభాగాన్ని ఏర్పాటు చేసి కల్తీని అరికట్టలని పాల ఉత్పత్తి దారులను ఆదుకోవాలని ప్రభుతాన్ని కోరారు. ఈ విషయమై పాడి రైతులను అదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, వాకిటి శ్రీహిరిలకు సోమవారం మాజీ మంత్రి ఉత్తరాలు రాసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోంఢ్ర రాంచందర్ రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, కొక్కు గంగారాం, ఉవేందర్, చేకూట శేఖర్, రాఖీ, సత్యనారాయణ రెడ్డి, శేఖర్, సుభాష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జైపాల్ రెడ్డి స్ఫూర్తి స్థల్ కేంద్రానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైదరాబాద్ నెక్లెస్ రోడ్డు స్ఫూర్తి స్థల్ (జైపాల్ రెడ్డి స్మారకం) జకేంద్ర మాజీ మంత్రివర్యులు ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎస్.జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తో కలిసి నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్